RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 79 బుధవారం, ఏప్రిల్ 24, 2024 పేజీలు : 4

### హైదరాబాద్ లోక్ సభ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా సమీర్ వలీవుల్లా నామినేషన్

హైదరాబాద్: కాంగ్రెస్ అభ్యర్థిగా సమీర్ వలీవుల్లా హైదరాబాద్ లోక్ సభ స్థానానికి తన నామినేషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం ఆయన రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసేప్పుడు ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎండి. అలీ షబ్బీర్, ఓబెదుల్లా కొత్వాల్, తదితరులు ఉన్నారు. సమీర్ వలీవుల్లా ప్రస్తుతం కాంగ్రెస్ హైదరాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

### శత్రువు చేతిలో కత్తివై పాలమూరు...

# కంట్లో పొడుస్తున్నావు



మహబూబ్‌నగర్: మారుమూల కొడంగల్‌కు కాంగ్రెస్ ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కొడంగల్ నుంచే సిఎం వరకు తన ప్రస్థానం ఇక్కడే ప్రారంభమైందని, ఎవరికైనా ఇచ్చే స్థాయికి కొడంగల్‌ను కాంగ్రెస్ చేర్చిందన్నారు. కొడంగల్ సెగ్మెంట్ మద్దూరులో కార్యకర్తలతో సిఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. పాలమూరు నుంచి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఎంపిగా గెలిపిస్తే ఫాంహౌస్‌లో పడుకున్నాడని, కెసిఆర్‌లా ఫాంహౌస్‌లో పడుకోకుండా ప్రజల్లోకి తాను పోతున్నానని స్పష్టం చేశారు. చెపినా ఒక్క మాటలను కెసిఆర్ నిలబెట్టుకోలేదని, రూ.3900 కోట్ల లోటుతో రాష్ట్రాన్ని కెసిఆర్ తనకు అప్పగించారని, కెసిఆర్ చేసిన అప్పులకు నాలుగు నెలల్లో రూ.26 వేల కోట్లు మిత్తీ కట్టామని, మహిళల ఉచిత ప్రయాణానికి రూ.1300 కోట్లు ఆర్‌టిసి చెల్లించామని, తాగుబోతు కెసిఆర్ చేతిలో రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని రేవంత్ ధ్వజమెత్తారు. పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, తాను రుణమాఫీ చేస్తే కెసిఆర్, హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా? అని సవాల్ విసిరారు. రైతులతో బ్యాంకు అధికారులు జాగ్రత్తగా ఉండాలని, రైతులను బ్యాంకర్లు ఇబ్బంది పెడితే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలని బిఆర్ఎస్, బిజెపి వాళ్లు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మక్తల్ ఎత్తిపోతలకు ఆనాడు బిజెపి నేత డికె అరుణ అడ్డుకోవడంతో పాటు కృష్ణా జలాలు, రైల్వే లైన్ రాకుండా చేశారని విమర్శలు గుప్పించారు. మంత్రిగా ఉండి డికె అరుణ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, శత్రువు చేతిలో కత్తివై పాలమూరు కంట్లో పొడుస్తున్నావని అరుణకు చురకలంటించారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలి, గోడల మీద రాస్తే వీధుల్లోకి వస్తే అది భక్తి కాదని బిజెపి ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు.

## బిజెపి స్టార్ క్యాంపెయినర్‌గా తెలంగాణకు తమిళిసై



హైదరాబాద్: రాష్ట్ర మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ మరోసారి రాష్ట్రానికి రానున్నారు. గతంలో ఇక్కడ గవర్నర్‌గా పనిచేసిన ఆమె ప్రస్తుతం బిజెపి స్టార్ క్యాంపెయినర్‌గా తమ అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వస్తున్నారు. ఎన్నికల సంఘా నికి బిజెపి ఇచ్చిన 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో తమిళిసై పేరు కూడా ఉంది. తమిళిసైతో పాటు అన్నామలై, కుష్బూ, సుందర్, రాధిక శరత్ కుమార్, తేజస్వి సూర్య, రాజాసింగ్, యోగి ఆదిత్యనాథ్, నిర్మలా సీతారామన్ పేర్లను తెలంగాణ స్టార్ క్యాంపెయినర్లుగా రానున్నారు. ఇలా 40 మందితో కూడిన జాబితాను ఎన్నికల సంఘానికి బిజెపి అందించింది.

### ఉపరాష్ట్రపతి పర్యటనకు...

# పకడ్బందీ ఏర్పాట్లు



హైదరాబాద్: ఈ నెల 26న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ రాష్ట్రానికి వస్తున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బంధీగా చేయాలని వివిధ శాఖల అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.

ఈ మేరకు మంగళవారం సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లను సమీక్షించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి బ్లూ బుక్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్త్ చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. ఉపరాష్ట్రపతి పర్యటనలో సరిపడా వైద్య సిబ్బందితో వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య శాఖను ఆదేశించారు.

### అరుణక్కా...

# నామీద ఎందుకు కోపం



పాలమూరు: డీకే అరుణకు తన మీద కోపం, అసూయ ఎందుకో అర్థం కావడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ కోడంగల్ నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరును అభివృద్ధి చేసుకునే అవకాశం వస్తే.. డీకే అరుణ అడ్డుపడుతోందంటూ సీఎం రేవంత్‌రెడ్డి సెన్సేషనల్ కామెంట్ చేశారు. ఇన్నాళ్ల పాలమూరు నాయకులు ఎవరినో చేయిచాచి అడిగే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి నుంచి ఇప్పుడు ఇచ్చే స్థాయికి వచ్చామని అన్నారు. ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేయాలో నిర్ణయించే స్థాయిలో కొడంగల్ బిడ్డ ఉన్నాడంటూ రేవంత్ అన్నారు. కొండగల్ ప్రజల ఆశీర్వాదంతో ఇదంతా సాధ్యమైందని పేర్కొన్నారు. పాలమూరు ప్రాంతానికి ఎన్నో ఏళ్ల నుంచి అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ప్రస్తుతం పాలమూరును అభివృద్ధి చేసుకునే అవకాశం వస్తే.. డీకే అరుణ లాంటి వాళ్లు తనకు అడ్డు పడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. ఇక్కడే పుట్టి.. ఇక్కడే పెరిగానంటూ డీకే అరుణ అంటున్నారని, మరి పాలమూరు ఎందుకు పూర్తి కాలేదో, ఎందుకు అభివృద్ధికి నోచుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. ఆమెను అవమానించాల్సిన అవసరం తనకేంటని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### అట్టహాసంగా పవన్

# నామినేషన్



**పిఠాపురం:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగాజనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. చేబ్రోలులోని నివాసంలో ముందుగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, తన కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తరువాత అక్కడి నుంచి ప్రత్యేక కాన్వాయ్ లో బయల్దేరి వెళ్లిన ఆయన.. రిటర్నింగ్ అధికారి(ఆర్వో) కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ సందర్భంగా జనసేన కార్యకర్తలు, నేతలు భారీ ర్యాలీ తీశారు. అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. జై జైనసేన, జైజై పవన్ కల్యాణ్ అంటూ భారీగా నినాదాలు చేశారు. ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తూ పవన్ కల్యాణ్ ముందుకు సాగారు. ఈ ర్యాలీలో 30 వేల మంది పైగా జనసైనికులు పాల్గొన్నారని అంచనా. చేబ్రోలులోని పవన్ కళ్యాణ్ బస చేసిన ఇంటికి సోమవారం ఉదయం నుంచే పిఠాపురం నలుమూల నుంచి జనసైనికులు తండోపతండాలుగా తరలివచ్చారు. టీడీపీ, బీజేపీ నేతలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. టీడీపీ నేత వర్మ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# కేజ్రీవాల్‌కు జైలులో ఇన్సులిన్



న్యూఢిల్లీ: టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడుతున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బ్లడ్ సుగర్ లెవల్స్ హెచ్చుగా ఉండడంతో ఆయనకు తక్కువ డోసేజ్‌తో ఇన్సులిన్ ఇచ్చినట్లు తీహార్ జైలు అధికారులు మంగళవారం తెలిపారు. కాగా..ఆంజనేయ స్వామి ఆశీస్సుల కారణంగానే కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ దక్కిందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అభివర్ణించింది. దేశవ్యాప్తంగా మంగళవారం హనుమజ్జయంతి వేడుకలు జరుగుతున్న సందర్భంగా ఆప్ ఇదంతా ఆంజనేయస్వామి ఘనతేనని వర్ణించింది. ఎయిమ్స్ డాక్టర్ల సూచన మేరకు సోమవారం సాయంత్రం 2 యూనిట్ల ఇన్సులిన్‌ను కేజ్రీవాల్‌కు ఇచ్చినట్లు తీహార్ జైలు అధికారి ఒకరు మంగళవారం తెలిపారు.


## శశి థరూర్ గెలుపు ఖాయం:ప్రకాష్ రాజ్



తిరువనంతపురం: కేరళలోని తిరువనంతపురం లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శశి థరూర్ మరోసారి విజయం సాధిస్తారని సినీ నటుడు ప్రకాష్ రాజ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపి శశి థరూర్ ద్వారా తిరువనంతపురం నియోజకవర్గం ఎంతో ప్రయోజనం పొందినట్లు తాను తెలుసుకున్నానని, మళ్లీ ఆయనకే ఈ స్థానం దక్కుతుందని ప్రకాష్ రాజ్ విశ్వాసం వ్యక్తం చేశారు. తనకు మంచి మిత్రుడన్న కారణంతో తాను ఇక్కడకు రాలేదని, గడచిన దశాబ్ద కాలంగా ఆయన తనకు ఇచ్చిన నమ్మకం, సంతోషం కారణంగానే ఆయనకు అండగా నిలబడేందుకు తాను వచ్చానని తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి ఆయన తన బలమైన వాణిని దేశానికి వినిపిస్తున్నారని ప్రకాష్ రాజ్ చెప్పారు. తిరువనంతపురంలో శశి థరూర్ కేంద్ర మంత్రి, బిజెపి అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్, సిపిఐ అభ్యర్థి పన్నియన్ రవీంద్రన్‌తో త్రిముఖ పోటీని ఎదుర్కొంటున్నారు. 2009 నుంచి ఈ స్థానంలో శశి థరూర్ గెలుపొందుతున్నారు. సిపిఐ ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షం అయినప్పటికీ కేరళలో కాంగ్రెస్, వామపక్షాలు విడివిడిగా పోటీ చేస్తున్నాయి.

### ఐదేళ్లలో మహిళలపై దాడులు..

# విపరీతంగా పెరిగాయి



అమరావతి: అప్పు చేసి పప్పుకూడు పెట్టేవాడు కావాలా... మంచి చేసే వాడు కావాలా? అని మహిళలను టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. సంపాదించి సంక్షేమ కార్యక్రమాలతో మీ ఆదాయాన్ని పెంచే పార్టీ కావాలా? అని అడిగారు. బొండపల్లిలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి మాట్లాడారు. ఎన్నికలు రాగానే మోసగాళ్లు వస్తారని, రకరకాల మాటలు చెబుతారని విమర్శలు గుప్పించారు. చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా అప్పు కింద ఇచ్చే వ్యక్తి జగన్ అని, ఆడబిడ్డలకు పుట్టినిల్లు తెలుగు దేశం పార్టీ అని, డ్వాక్రా సంఘాలకు ఆర్థిక సాయం చేశామని, తాము వడ్డీ లేని రుణాలు ఇప్పించామని, తాము ఇచ్చిన వడ్డీ లేని రుణాలు ఇవాళ ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని, కొంత మంది గంజాయి మత్తులో ఏం చేస్తున్నారో తెలియడం లేదని, ఐదేళ్లలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయని, మహిళల అదృశ్యమైన కేసులు కూడా పెరిగాయని, మహిళలకు న్యాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు చెప్పారు. వైఎస్ఆర్‌సిపి పాలనలో తీవ్రంగా నష్టపోయిన మహిళలు చంద్రబాబు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్‌సిపికి చెందిన నేత తన భూమిని లాక్కున్నారని ఓ మహిళ కన్నీంటిపర్యంతమయ్యారు. రికార్డులు తారుమారు చేసి భూమి కబ్జా చేశారని ఓ మహిళ గోడు వెల్లబోసుకుంది. తన తండ్రి పెన్షన్ తొలగించి ఇబ్బందులు పెడుతున్నారని ఓ యువతి ఆవేదన వ్యక్తం చేసింది. అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కారం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

గరుడ వార్త



## సంపాదకీయం

# బహు ప్రత్యేకతల సమాహారం ఒంటిమిట్ట కోదండ రామాలయం

దుష్టశిక్షణ కోసం, శిష్ట రక్షణ కొరకు శ్రీ మహా విష్ణువు యుగయుగాలలో అవతరిస్తూ ఉంటాడు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడుగా అవతరించి దండకారణ్యంలో సీతాలక్ష్మణ సమేతుడై సంచరించాడు. సీతాదేవి దప్పిక తీర్చడానికి భూమిలోనికి బాణం వేయగా నీటి బుగ్గ పుట్టింది. అదే ఒంటిమిట్టలోని రామతీర్థం అయింది. సీతాన్వేషణ కోసం, రావణ సంహారం కోసం శ్రీ రామచంద్రునికి సహకరించిన హనుమత్, సుగ్రీవాదులతో పాటు జాంబవంతుడున్నాడు. ఆయన ద్వాపరయుగం లోనూ ఉండి శ్రీ కృష్ణ భగవానునికి తన కూతురునిచ్చి పెండ్లి చేశాడు. ఆ జాంబవంతుడు సేవించిన సీతాలక్ష్మణ సమేత శ్రీ రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట గుడిలో కొలువై ఉన్నాడు. ఒకే రాతిపై సీతారామ లక్ష్మణ దేవతా మూర్తులుండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలానగరం అని కూడా అంటారు. కోదండ రామాలయం భారతదేశంలోని ఆంధ్ర రాష్ట్రంలోని కడప జిల్లా వొంటిమిట్ట మండలంలో వొంటిమిట్ట పట్టణంలో ఉన్న రామ దేవునికి సంబందించిన హిందూ దేవాలయం.. క్రీ.శ.1356లో బుక్కరాయలు ఆలయాన్ని ప్రారంభించాడు. ఆ తరువాత కాలంలో విజయనగర రాజులు, చాళుక్య రాజులు క్రమంగా గుడికి అంతరాలం, రంగమంటపం, మహాప్రాంగణం, గోపురాలు, రథం నిర్మించారు. ఒంటిమిట్ట చుట్టుప్రక్క గ్రామాల రాబడి ఆలయ కైంకర్యాలకు వినియోగించారు. ఈ దేవాలయం మూడు దఫాలుగా నిర్మించారు. 14 శతాబ్దంలో ప్రారంభమై 17 శతాబ్దానికి పూర్తి అయినట్లు ఇక్కడ ఉన్న శాసనాలు తెలుపుతున్నాయి విజయనగర నిర్మాణ శైలిని పోలి ఉన్న ఆలయం ఇది.

ఒంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు ఇక్కడ రాముణ్ణి కొలిచి తమ వృత్తిని మానుకుని నిజాయితీగా బ్రతికారని, వారి పేరు మీదుగానే ఒంటిమిట్ట అని పేరు వచ్చిందని ఇంకొక కథనం కూడా ఉంది. మిట్టను సంస్కృతంలో శైలమంటారు. ఈ ఆలయంలో సీతారామలక్ష్మణులు ఒకే రాతిలో చిత్రించబడ్డారు. కాబట్టి ఏకశిలానగరమనీ పేరు వచ్చింది. హనుమంతుడు లేని రామాలయం భారతదేశంలో ఇదొక్కటే. ఈ గ్రామాన్ని గురించి తొలి తెలుగు యాత్రాచరిత్రయైన కాశీయాత్ర చరిత్రలో ప్రస్తావనలున్నాయి. ఆ గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య కాశీయాత్రలో భాగంగా మజిలీలైన అత్తిరాల నుంచి భాకరాపేట వెళ్ళే మార్గమధ్యలో ఒంటిమిట్టను దాటి వెళ్ళారు. దీనివల్ల 1830 నాడు గ్రామ స్థితిగతులు తెలియవస్తున్నవి. అప్పటికి గ్రామంలో నాల్గుపక్కల కొండలే కలిగిన భారీ చెరువున్నది. చెరువు కట్టమీద ఉన్న బాటపైనే వారి ప్రయాణం సాగింది. ఆ ఒంటిమిట్టలో చూడచక్కనైన గుళ్ళు ఉన్నాయన్నారు. గ్రామంలో ఓ ముసాఫరుఖానా యాత్రికుల నిలయం ఉండేదని, అప్పటికే అది బస్తీ గ్రామమని పేర్కొన్నారు. రామ లక్ష్మణులు చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు, విశ్వామిత్రుడు వారిని తమ యాగరక్షణకు తీసుకు వెళ్ళాడు. సీతారామ కల్యాణం జరిగాక కూడా, అలాంటి సందర్భమే ఒకటి ఏర్పడింది. అప్పుడు మృకండు మహర్షి, శృంగి మహర్షి రాముని ప్రార్థించడంతో దుష్టశిక్షణ కోసం, ఆ స్వామి సీతా లక్ష్మణ సమేతుడై అంబుల పొది, పిడిబాకు, కోదండం, పట్టుకుని ఈ ప్రాంతానికి వచ్చి యాగ రక్షణ చేశాడని పురాణం చెబుతుంది. అందుకు ప్రతిగా ఆ మహర్షులు సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ఏకశిలగా చెక్కించారనీ, తరువాత జాంబవంతుడు ఈ విగ్రహాలను ప్రాణప్రతిష్ఠ చేశారనీ ఈ ప్రాంత ప్రజల విశ్వాసం. ఆలయ మండపంలో 32 స్తంభాలు ఉన్నాయి, ఈ ఆలయ ప్రధాన విగ్రహం రాముడు కోదండ రామ స్వామిగా పూజించబడ్డాడు. కుడి చేతిపై విల్లు, ఎడమ చేతిలో బాణం, ఒకే రాతితో చేసిన సీత మరియు లక్ష్మణుడితో పాటు నిలబడి ఉన్న భంగిమలో ఉన్నాడు. ఇక్కడ పరమేశ్వరుని లింగం, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, భ్రమరాంబ, నందీశ్వరుడు, భృంగీశ్వరుడు, కాలభైరవుల విగ్రహాలు కొలువై ఉన్నాయి. ఎందరో మహాకవులు శ్రీరామచంద్రుని కరుణకు పాత్రులైనారు. పోతన ఇక్కడే భాగవతాన్ని తెనిగించి నట్లు చెపుతారు. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట శ్రీ కోదండరామునిపై రఘువీరశతకం రచించి, అంకితమిచ్చారు. రామభద్రకవి రామాభ్యుదయమును రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పుగుండూరు వేంకటకవి ఒంటిమిట్ట దశరథరామ శతకం రచించారు. ఆంధ్రవాల్మీకిగా ప్రసిద్ధి పొందిన వావిలికొలను సుబ్బారావు గారు ఆంధ్రవాల్మీకి రామాయణం మందరవ్యాఖ్యతో రచించారు. తాళ్ళపాక అన్నమయ్య రామునిమీద సంకీర్తన చెప్పారు.శ్రీ కోదండరామస్వామివారి దేవాలయాన్ని దేవదాయ ధర్మాదాయశాఖ నుంచి 9-9-2015వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం విలీనం చేసుకున్నది. ఈ సంవత్సరం స్వామి వారి క్షేత్రంలో ఏటా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఒంటిమిట్టలో ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నుండి బహుళ విదియ దాకా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. చతుర్దశి నాడు కళ్యాణం, పౌర్ణమి నాడు రథోత్సవం ఉంటాయి.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రేవంత్ రెడ్డి...

- అత్యంత హడావుడిలో సైతం మమ్మల్ని పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...



**శామీర్ పేట (గరుడ వార్త) :** అత్యంత హడావిడిలో సైతం నాయకులను కార్యకర్తలను వెన్ను తట్టి నైజం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని సీనియర్ నాయకులు అలియాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ కపటం కృష్ణారెడ్డి అన్నారు. తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రేవంత్ రెడ్డిని సీనియర్ నాయకులు అలియాబాద్ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి తో పాటు ఇతర మండల జిల్లా స్థాయి నాయకులు కలిశారు.

# అడుగడుగునా పూజలు అందుకుంటూ ఊరంతా ఊరేగింపుగా కదిలిన స్వామి వారి రథం

- ఘనంగా అలియాబాద్ శ్రీ సీతారామచంద్రస్వామి జాతర
- వివిధ గ్రామాల భక్తులు జాతరలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు




**శామీర్ పేట, (గరుడ వార్త) :** తరతరాలుగా కొనసాగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో అనాదిగా వస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి అలియాబాద్ మెయిన్ రోడ్డు వరకు ఊరేగించారు. భక్తులు చిన్న, పెద్ద తేడా లేకుండా పాల్గొని స్వామివారి రథాన్ని ఊరేగించారు. భక్తులు రథములోని స్వామివారికి మంగళహారతులు పట్టి నీటితో సాకలను పెట్టారు. ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# 12 మంది నామినేషన్లు దాఖలు చేశారు

## - మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్

**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజిగిరి (గరుడ వార్త):** పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ స్థానానికి మంగళవారం రోజున 12 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడం జరిగిందని మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడ్ సత్యం రెండు సెట్లు , తల్లాడ వెంకటేశ్వర్లు ఒక్క సెట్ నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. రాష్ట్రీయ మానవ పార్టీ అభ్యర్థిగా కె.వి.గీత కుమారి,విడుతలై చిరుతాయిగల్ కట్చ్ అభ్యర్థిగా మంచిని ఆంజనేయులు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. శ్రమజీవి పార్టీ అభ్యర్థిగా జక్కుల నర్సింలు, రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ అభ్యర్థిగా కొండా అప్పారావు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా కె.పి.విజయ కుమార్ నామినేషన్ వేశారు. అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా చేపూరి రాజు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది, స్వతంత్ర అభ్యర్థులుగా గంటా చరిత రావు,దొంతుల భిక్షపతి,ముస్త్యాల రామచంద్రం ఒక్క సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.





# రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ

**శామీర్ పేట, (గరుడ వార్త) :** రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంచాల శ్రీలత కుటుంబ సభ్యులు అన్నదానానికి 50 కేజీల బియ్యం అందజేయగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం తరఫున అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# కాంగ్రెస్ పాలనలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరమే: మోడీ



జైపూర్: ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం మరోసారి కాంగ్రెస్‌పై ఆరోపణాస్త్రాలు కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మత విశ్వాసాలను కొనసాగించడం కష్టమని అంటూ ప్రజల సంపదను లాక్కుని ఒక వర్గానికి పంపిణీ చేయాలని ఆ పార్టీ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. చేశారు. కాంగ్రెస్ పాటనలో మత విశ్వాసాలను పాటించడం కూడా ప్రజలకు కష్టంగా మారుతుందని మంగళవారం రాజస్థాన్‌లోని టోంక్‌లో ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ఆయన ఆరోపించారు. కాగ్రెస్ పాలనలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరమవుతుందని ఆయన ఆరోపించారు. దేశం హనుమాన్ జయంతి జరుపుకుంటున్న రోజున మోడీ నుంచి ఈ ఆరోపణలు రావడం గమనార్హం. రాజస్థాన్‌లోని బన్సారాలో ఒక ఎన్నికల ప్రచార సభలో తాను ప్రసంగిస్తూ ప్రజల సంపదను పంపిణీ చేయడంపై చేసిన వ్యాఖ్యలను మోడీ ప్రస్తావిస్తూ తన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తీవ్ర ఆగ్రహం చెంది ప్రతి చోట తనను దూషించడం ప్రారంభించాయని చెప్పారు. మీ సంపదను లాక్కుని ఒక ఎజపిక చేసిన కొందరు వ్యక్తులకు పంపిణీ చేయాలన్న లోతైన కుట్రను కాంగ్రెస్ రచిస్తోందన్న వాస్తవాన్ని మాత్రమే తాను బయటపెట్టానని మోడీ తెలిపారు. రెండు మూడు రోజుల క్రితం తాను కాంగ్రెస్ పార్టీ చేసే ఓటు బ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాల గురించి మాట్లాడానని, ఇది కాంగ్రెస్‌కు, ఇండియా కూటమికి ఆగ్రహం తెప్పించి మోడీని తిట్టడం ప్రారంభించాయని ఆయన తెలిపారు. నిజం మాట్లాడితే కాంగ్రెస్ ఎందుకు భయపడి తన విధానాలను దాచిపెడుతోందని ఆయన ప్రశ్నించారు. దేశంలోని ప్రజల వద్ద ఉన్న సంపదపై సర్వే జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో రాసిందని, సంపదపై ఎక్స్‌రే తీస్తామని ఆ పార్టీ నాయకుడే ప్రకటించాడని మోడీ తెలిపారు. మీ రహస్యాలు బట్టబయలు కావడంతో మీ రహస్య ఎజెండా బయటపడి వణుకుతున్నారని ఆయన కాంగ్రెస్‌ను ఎద్దేవా చేశారు.

# శ్రీరాముని చిత్రం ఉన్న ప్లేట్‌లో బిర్యానీ విక్రయం

వాయువ్య ఢిల్లీలోని జహంగీర్‌పురిలో శ్రీరాముని చిత్రం ఉన్న డిస్పోజబుల్ ప్లేట్లలో బిర్యానీ అమ్మారన్న ఫిర్యాదుపై ఒక తినుబండారాల దుకాణం యజమానిని ఢిల్లీ పోలీసులు కొద్ది సేపు నిర్బంధించినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. దుకాణదారుల ఒక ఫ్యాక్టరీ నుంచి వెయ్యి ప్లేట్లు కొనుగోలు చేసినట్లు, వాటిలో నాలుగింటిపై శ్రీరాముని చిత్రం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. 'ప్లేట్లపై శ్రీరాముని చిత్రం ఉందన్న సంగతి తనకు తెలియదని అతను చెప్పాడు. ఫ్యాక్టరీ యజమానులూ ఆ విషయం ధ్రువీకరించారు' అని అధికారి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం శ్రీరాముని చిత్రంతో ఉన్న ప్లేట్లలో బిర్యానీ అమ్ముతున్నారని జహంగీర్‌పురి నుంచి ఢిల్లీ పోలీసులకు ఒక కాల్ వచ్చినప్పుడు ఆ వ్యవహారం వెలుగు చూసింది. 'ఒక బృందం ఆ ప్రదేశానికి వెళ్లినప్పుడు దుకాణం వెలుపల కొందరు నిరసన వ్యక్తం చేస్తుండడం కనిపించింది. ఆ వ్యవహారంపై సరైన దర్యాప్తు జరుపుతామని హామీ ఇచ్చి వారిని శాంతింపచేశారు' అని పోలీస్ అధికారి తెలిపారు.

## ఛత్తీస్ ఘడ్ టూ వేములవాడ

**కరీంనగర్, ఏప్రిల్ 23 :** ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలో గంజాయి కలకలం సృష్టిస్తుంది. గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు. చత్తీస్ గడ్ నుంచి వేములవాడకు అక్రమంగా గంజాయి తరలించే ముఠాకు చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో అరెస్టు అయిన ముఠా వివరాలు వెల్లడించారు. వేములవాడ కు చెందిన వికాస్ కుమార్, అనుపమ్ దాస్, నరేందర్ ఛత్తీస్గఢ్ నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సమూలంగా గంజాయిని నిర్మూలించేందుకు యుద్ధం ప్రకటించాలని కోరారుగంజాయి విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేశామని చెప్పారు. గత ఏడాది 79 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఇప్పటికే సస్పెక్ట్ షీట్ కూడా ఓపెన్ చేశామని ఎస్పీ చెప్పారు. గంజాయి విక్రయించి ఇదివరకు పట్టుబడ్డ వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు రహస్యంగా గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయించే వారు ఎక్కడున్నా తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్పీ కోరారు.

## బిడ్డపై తల్లి ప్రేమ, అనురాగం చూపించే 'నా చెయ్యి పట్టుకోవే...' పాట విడుదల చేసిన 'శబరి' టీమ్



వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే...' పాటను విడుదల చేశారు.'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న విషయం ప్రేక్షకులకు తెలిసిందే. ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడారు. 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది.'నా చెయ్యి పట్టుకోవే చిన్నారి మైనా...

మబ్బుల్లో తేలిపోదా రివ్వు రివ్వునా...
ఓ కొత్త లోకం చేరి తుళ్లి తుళ్లి ఆడుకుందాం ఎంతసేపైనా
నువ్వేమి కోరుకున్నా తెచ్చి ఇవ్వనా...
ఆ నింగి చుక్కలన్నీ తెంచి ఇవ్వనా...
తందానా తాళం వేసి నచ్చిందేదో పాడుకుంటూ
చిందేసి సందడి చేద్దాం కన్నా' అంటూ సాగిందీ గీతం.

వరలక్ష్మీ శరత్ కుమార్, సినిమాలో ఆమె కుమార్తెగా నటించిన నివేక్ష మీద ఈ పాటను తెరకెక్కించారు. కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాట చిత్రీకరణ చేశారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. 'నా చెయ్యి పట్టుకోవే...' సాంగ్ విడుదలైన సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... "ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. వరలక్ష్మీ శరత్ కుమార్ గారి నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణ. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుంది. వరలక్ష్మీ శరత్ కుమార్ గారు తొలిసారి ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారు. తల్లీ కుమార్తె మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటాయి. కథలో కీలకమైన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మే 3న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని చెప్పారు.

నటీనటులు:వరలక్ష్మీ శరత్ కుమార్, గణేష్ వెంకట్రామన్, శశాంక్, మైమ్ గోపి, సునయన, రాజశ్రీ నాయర్, మధునందన్, రషిక బాలి (ఃసీఎఎజీఎ), వైవా రాఘవ, ప్రభు, భద్రం, కృష్ణతేజ, బిందు పగిడిమర్రి, ఆశ్రిత వేముగంటి, హర్షిని కోడూరు, అర్చన అనంత్, ప్రమోదిని, బేబీ నివేక్ష, బేబీ కృతిక తదితరులు ఈ చిత్రంలో తారాగణం.

## నీ బాంచన్ సారు

### - మీ కాళ్ళు మొక్కుతా వడ్లు కొనండి




**జనగామం:** జనగాం మార్కెట్లో వడ్లు కొనాలి అంటూ మహిళ రైతు పోలీసుల కాళ్ళు మొక్కుతున్న వీడియో వైరల్అయింది. సకాలంలో పెట్టుబడి సాయం అందక, అందీ అందని ఆరుతడి నీళ్ళతో గోసపడి పండించి పంట చెడగొట్టు వానలకు తడిసి చేతికి రాకుండా పోతుందంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

# దేశం నిజంగా అభివృద్ధి చెందిదా......!

కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ ఆయన 'శ్రీరాముడి అవతారం'గా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బిజెపి ఎన్నికల ప్రణాళికలో ఆయన ఫోటోలు 53 కనిపించడం, ఆయన పేరును 69 సార్లు ప్రస్తావించడం గమనిస్తే పార్టీ పేరును మార్చేశారా? అనే అనుమానాలు కలుగక మానదు. కొద్ది ఏళ్ళ క్రితం వరకు తమది 'విలక్షణమైన పార్టీ' అని బిజెపి నేతలు గర్వంగా చెప్పుకొంటుండేవారు. మిగిలిన పార్టీలు వ్యక్తుల చుట్టూ తిరుగుతూ ఉంటే బిజెపి మాత్రం విధానాలు, దేశభవిష్యత్, ప్రజల శ్రేయస్సు ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటుండేది. వ్యక్తులు ఎంతటి గొప్పవారైనప్పటికీ వారికి కొన్ని పరిమితులు ఉండేవి. జనసంఘ్ ఆవిర్భావం నుండి ఆ పార్టీకి ఓ సైద్ధాంతిక భూమిక ఏర్పాటులో కీలక పాత్ర వహించిన బలరాజ్ మథోక్ వంటి నేతలను సైతం 'గీత దాటారు' అని బైటకు పంపారు. బిజెపి ఎదుగుదలలో కీలక పాత్ర వహించిన ఎల్‌కె అద్వానీని సైతం పార్టీ అధ్యక్ష పదవి నుండి దించేశారు.చివరకు పార్టీని అందరికి ఆమోదయోగ్యమైన పార్టీగాతీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర వహించిన విశేష ప్రజాదరణ గల వాజపేయి ప్రతిపాదించిన 'గాంధేయ సామ్యవాదం' సిద్ధాంతాన్ని వదిలివేశారు. బిజెపిలో వాజపేయి, అద్వానీ తిరుగులేని నేతలుగా ఉన్న సమయంలో కూడా అంతర్గతంగా కీలక అంశాలపై గంభీరమైన వాదోపవాదాలు జరుగుతూ ఉండేవి.వారిద్దరూ ప్రతిపాదించిన అంశాలను సైతం కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తమ వాదనలు వినిపించుకొగలిగేవారు.కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. హోం మంత్రి అమిత్ షా తాజాగా చెప్పినట్లు ఈ ఎన్నికలు కేవలం మోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్నాయి. అంతకు ముందు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరంలేదంటూ పరోక్షంగా సంకేతాలిచ్చారు.కేవలం రష్యా, చైనా వంటి కమ్యూనిస్టు దేశాలలో మాత్రమే ఎన్నికలు ఆ విధంగా జరుగుతూ ఉంటాయి. ఎమర్జెన్సీ సమయంలో 'ఇందిర ఇండియా- ఇండియా ఇందిర' అని పేర్కొనడం ద్వారా అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బారువా రాజకీయాలలో వ్యక్తి ఆరాధనను పరాకాష్టకు తీసుకెళ్లారు. కానీ నేడు పరిస్థితులు అంతకన్నా దారుణంగా మారుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు బిజెపి విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక 'సంకల్ప్ పత్ర' అందుకు అద్దంపడుతుంది. గత డిసెంబర్‌లో జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సమయం నుండి బిజెపి ఎన్నికల ప్రణాళికలను సైతం 'మోడీ గ్యారంటీలు'గా పేర్కొంటున్నారు. కర్నాటకలో ఆరు గ్యారంటీలు ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 'మోడీ గ్యారంటీ' అంటూ బిజెపి ప్రచారం చేపట్టింది. ఈ ఎన్నికలలో 400 సీట్లతో తిరుగులేని విజయం సాధించాలని బిజెపి పట్టుదలతో కృషి చేస్తున్నట్లుంది. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న కీలక అంశాలను ప్రస్తావించకుండా కేవలం మోడీ నాయకత్వం తిరుగులేదని చూపుతూ ఆయన 'శ్రీరాముడి అవతారం'గా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. బిజెపి ఎన్నికల ప్రణాళికలో ఆయన ఫోటోలు 53 కనిపించడం, ఆయన పేరును 69 సార్లు ప్రస్తావించడం గమనిస్తే పార్టీ పేరును మార్చేశారా? అనే అనుమానాలు కలుగక మానదు. ఇతరులు ఆయనను ఓ గొప్ప నేతగా పేర్కొనడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ స్వయంగా ఆయన కూడా 'మోడీ ఉన్నారు కాబట్టి దేశం అభివృద్ధి చెందుతుంది. దేశం భద్రంగా ఉంది. ప్రజలు సంతోషంగా ఉన్నారు%ొ%' అన్నట్టు మాట్లాడుతున్నారు. తమ పార్టీ, ప్రభుత్వం కాకుండా తాను ప్రజలకు భరోసా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పార్టీకి అతీతమైన నేత గా చెప్పుకొనే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేస్తున్నట్లే కాగలదు.ఎన్నికల ప్రణాళికలో నిర్దుష్టమైన హామీలు, కార్యప్రణాళికలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేయలేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతుల ఆందోళనలు, చైనా నుండి ఎదురవుతున్న ఆర్థిక దురాక్రమణలు వంటి తీవ్రమైన అంశాలను ప్రస్తావించే సాహసం చేయలేదు. కేవలం పక్షం రోజుల ముందు నియమించిన ఎన్నికల ప్రణాళిక కమిటీ ఓ ఎన్నికల ప్రసంగం మాదిరిగా 'సంకల్ప్ పత్ర'ను తయారు చేసినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా, మరింత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరే విధంగా అమలు పరుస్తామని, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడతామని, ఆయుధాలను దిగుమతి చేసుకొనే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని తీసుకెడుతున్నామని.. ఇటువంటి కొన్ని అంశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటితో పాటు ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి అంశాలను కీలకంగా ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దు కావడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో గత దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల ప్రణాళికలలో కనిపించే ఈ అంశాలు ఇప్పుడు ప్రస్తావించాల్సిన అవసరం ఏర్పడలేదు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలు మెరుగన్నట్లు పేర్కొనడం మినహా ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించలేదు. కొద్ది రోజుల క్రితమే జమ్మూ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీ త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని, తిరిగి రాష్ట్ర హోదా లభిస్తుందని ప్రకటించారు. కనీసం ఆ అంశాలను ఇప్పుడు ప్రస్తావించే ప్రయత్నం చేయలేదు. 2019 ఎన్నికల ప్రణాళికలో దశాబ్దాల క్రితం ఉగ్రవాదం కారణంగా ప్రాణభయంతో ఇక్కడి నుండి పారిపోయిన కశ్మీరీ పండితులు తిరిగి గౌరవంగా వచ్చి, స్థిర నివాసం ఏర్పాటు చేసుకొనే విధంగా చూస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీకి తిలోదకాలిచ్చారు. కనీసం కశ్మీర్ లోయలో ప్రాణభయంతో ఉన్న కొద్ది మంది కశ్మీరీ పండితులలో స్థైర్యం నింపే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. రెండేళ్లుగా తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్‌ను కలిసేందుకు ప్రయత్నం చేస్తుంటే వారికి అవకాశం కలగడం లేదు. అదే విధంగా పశ్చిమ పాకిస్తాన్, ఆక్రమిత కశ్మీర్ వంటి ప్రాంతాలనుండి వచ్చే వారి పునరావాసం కోసం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇస్తామని 2019 ప్యాకేజీలో ఇచ్చిన హామీని ఇప్పుడు ప్రస్తావించలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో అక్రమ వలసలను అరికట్టేందుకు జాతీయ పౌరసత్వ రిజిస్టర్ తయారు చేస్తామని 2019లో చేసిన హామీ గురించి ఇప్పుడు కనీసం ప్రస్తావించలేదు. ఈ విషయమై మాట్లాడేందుకు కూడా బిజెపి నేతలు ఎవ్వరూ సిద్ధపడటం లేదు. పైగా, ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలలో 'శాంతియుత పరిస్థితులు నెలకొల్పడం', రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు పరిష్కరించడం, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని దశలవారీగా ఉపసంహరించడం వంటి కొత్త అంశాలను ప్రస్తావించారు. 2019 ఎన్నికల ప్రణాళికలో 2022 నాటికి రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. తాజా ఎన్నికల ప్రణాళికలో కనీసం ఆ అంశాన్ని ప్రస్తా వించనేలేదు. గత రెండు, మూడేళ్ళుగా రైతుల ఆదాయం గురించి బిజెపి నేతలు ఎవ్వరూ మాట్లాడటం లేదు. కనీసం వారి ఆదాయం ఏమేరకు పెరిగిందో కూడా చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వీలయినంతగా వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర పెంచుతామని స్పష్టతలేని హామీ ఇవ్వడం మినహా ఈ విషయమై చట్టబద్ధమైన హామీ కోసం రైతులు చేస్తున్న ఆందోళనల గురించి స్పందన కనిపించడం లేదు. స్వయంగా ప్రధాన మంత్రి పార్లమెంట్‌లో ఈ విషయమై అధ్యయనం చేసేందుకు ఓ నిపుణుల కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సుమారు ఏడాది తర్వాత ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కానీ ఆ కమిటీ ఏమి చేస్తుందో ఎవ్వరికీ తెలియదు. ఈ విషయమై బిజెపి విధానం ఏమిటో చెప్పే ధైర్యం చేయలేకపోతున్నారు. మొదటి సారి మైనారిటీల గురించి బిజెపి ఎన్నికల ప్రణాళిక మౌనం వహిస్తున్నది. కేవలం, ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేయడం ద్వారా అనాగరికమైన ఇటువంటి విధానం అమలు నుండి ముస్లిం మహిళల సాధికారికతకు దోహదం చేశామని మాత్రమే పేర్కొన్నారు.

# కొల్హాపూర్ మహాలక్ష్మి రథోత్సవం....

ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో చైత్ర పౌర్ణమి రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. ఈ ఏడు ఏప్రిల్ 23వ తేదీన మంగళ వారం లక్ష్మీ దేవి మూర్తిని కలిగి ఉన్న రథాన్ని రాత్రి 7:30 నుండి ఊరేగింపుగా తీసుకు వెళతారు.. ఈ సందర్భంగా వెండి రథాన్ని ప్రత్యేక దీపాలు, పూలతో అలంకరించారు. హిందూ సాంప్రదాయంలో లక్ష్మీదేవిని పూజించడం సర్వత్రా కనిపించే దయినా, అనునిత్యం పూజలందుకునే శ్రీమహాలక్ష్మికి మన దేశంలో విడిగా వున్న ఆలయాలు తక్కువే. లక్ష్మీదేవికి ప్రత్యేకించి వున్న ఆలయాలలో కొల్హాపూర్ ఆలయం ముఖ్యమయినది. ఈ ఆలయం మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో పంచగంగ నది ఒడ్డున బెంగళూరు మరియు పూణే మధ్య జాతీయ రహదారిపై ఉంది. ఇది అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాలలో ఏడవది. స్కాంద పురాణం, దేవీ భాగవతాలలోఈ క్షేత్రాన్ని కరవీర నగరమని, దేవిని కరవీర మహాలక్ష్మి అని ప్రస్తుతించారు. పరమశివుడికి కాశీ ఎలా అవిముక్త క్షేత్రమో, శ్రీ మహావిష్ణువుకి, లక్ష్మీదేవికి ఇది అవిముక్త క్షేత్రం. వారీ క్షేత్రాన్ని ఎప్పుడూ విడవకుండా వుంటారు. అగస్త్య మహాముని అచంచల శివభక్తుడు. ఏటా కాశీ వెళ్లి విశ్వనాథుణ్ణి దర్శించుకునేవాడు. వృద్ధాప్యంలో అగస్త్యుడికి సుదూరంలో ఉన్న కాశీనగరాన్ని దర్శించుకోవడం కష్టమనిపించి, శివుడి గురించి తపస్సు చేయగా, శివుడు ప్రత్యక్షమై, వరం కోరుకోమన్నాడు. అగస్త్యుడు తాను వయోభారంతో ఏటా కాశీలో ఉన్న విశ్వనాథుణ్ణి దర్శించుకోలేకపోతున్నానని, కాశీకి ప్రత్యామ్నాయంగా తనకో క్షేత్రాన్ని చూపిస్తే, అక్కడే తాను శివుణ్ణి దర్శిస్తానని కోరాడు.
కాశీతో సమానమైన ప్రాశస్త్యం గల నగరం కొల్హాపురమని, అక్కడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న క్షేత్ర సందర్శనం తనను కాశీలో దర్శించుకున్నంత పుణ్యఫలాలనిస్తుందని చెప్పాడట.శివుని ఆనతిమేరకు అగస్త్యుడు కొల్హాపూర్‌లో మహాలక్ష్మిని, అతిబలేశ్వరస్వామిని దర్శించి పునీతుడయ్యాడని ఇక్కడి స్థలపురాణాల ద్వారా స్పష్టం అవుతున్నది. ప్రళయకాలంలో శివుడు తన త్రిశూలంతో కాశీ పట్టణాన్ని ఎత్తి రక్షించినట్లు, మహాలక్ష్మి ఈ క్షేత్రాన్ని తన కరములతో ఎత్తి రక్షించింది. అందుకే ఆమె కరవీర మహాలక్ష్మి అయింది అంటారు. భృగు మహర్షి చేసిన అవమానాన్ని తట్టుకోలేని మహాలక్ష్మి వైకుంఠాన్ని విడిచి సహ్యాద్రి పర్వత ప్రాంతంలోని కొల్హాపూర్‌లో వెలిశారని ఒక కథ. శంకరాచార్యులవారు ఈ ఆలయాన్ని దర్శించి ఇక్కడ శ్రీ చక్రాన్ని స్థాపించారు. తర్వాత విద్యాశంకర భారతి ఈ క్షేత్ర వైశిష్ట్యాన్ని గుర్తించి ఇక్కడ ఒక మఠం నిర్మించారు. దత్తాత్రేయుడు ప్రతి రోజూ మధ్యాహ్నం ఇక్కడ భిక్ష చేస్తారని ప్రతీతి. దానికి చిహ్నంగా ఇక్కడ ఆయనకి ఉపాలయం వున్నది. షుమారు 6 వేల సంవత్సరాల క్రితం ఆలయంగా భావిస్తారు. తర్వాత అనేక రాజుల సమయాలలో అభివృద్ధి చెందిన ఈ మందిరం విశాల ప్రాంగణంలో హేమాడ్ పంత్ శైలిలో, శిల్పకళా నైపుణ్యంతో నిర్మింపబడింది. 7 వ శతాబ్దం



లోని ఈ దేవాలయాన్ని చాళుక్య వంశ రాజైన కరన్దేవ్ తిరిగి చాలాకాలం తరువాత దీని నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పవిత్ర స్థల నిర్మాణ శైలి హేమండ్ పతి ప్రేరణతో చేయబడింది. ఈ ఆలయాన్ని యాదవ వంశీయులు 8 వ శతాబ్దంలో మరింత అందంగా తీర్చిదిద్దారని చెపుతారు. ఈ నగరాన్ని కోల్‌పూర్ అని కోల్‌గిరి అని, కొలదిగిరి పట్టణ్ అని పిలిచేవారు. 'కొల్లా' అంటే 'లోయ'అని, 'పూర్' అంటే పట్టణమనే అర్థంలో ఈ క్షేత్రం విలసిల్లిందని చెబుతారు. కొల్హాపూర్ క్షేత్రాన్ని 1359వ సంవత్సరం వరకు శివాజీ మహారాజు పూర్వికులు పాలించగా, 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ ఏలుబడిలో దినదిన ప్రవర్ధమానమైందని తెలుస్తోంది.నాలుగు దిక్కులా ముఖద్వారాలు కలిగి ఆలయం 5 గోపురాలకింద వుంటుంది. మధ్యలో ఒక గోపురం, నాలుగు దిక్కులా నాలుగు గోపురాలు. తూర్పు గోపురం కింద మహాలక్ష్మి, మధ్య కుమార మండపం, పడమర గణపతి, ఉత్తర దక్షిణ గోపురాల కింద మహాకాళి, మహా సరస్వతి కొలువుతీరి వున్నారు. ఉపాలయాలలో వెంకటేశ్వరస్వామి, నవగ్రహాలు, రాధాకృష్ణ, కాలభైరవ, వినాయకుడు, సింహవాహిని, తుల్జాభవాని వగైరా అనేక దేవీ దేవతలున్నారు.గర్భగుడిలో అమ్మవారి విగ్రహం సుమారు ఆరడుగుల చదరంగా ఉన్న ఎత్తైన వేదిక మీద రెండడుగుల పీఠం, దానిమీద మహాలక్ష్మి కూర్చొని ఉన్న భంగిమలో ఉంటుంది. చతుర్భుజి. నాలుగు చేతులలో పండు, గద, డాలు, పానపాత్ర ధరించి వుంటుంది మూడడుగుల ఎత్తున్న మూర్తి, అనేక ఆభరణాలతో సుసజ్జిత.

# కార్పొరేట్‌ల ద్వంద్వ ప్రమాణాలు....!

భారత్‌తో సహా అనేక వెనుకబడిన దేశాల్లో బహుళజాతి కార్పొరేట్ సంస్థ నెస్లే విక్రయించే పిల్లల ఆహార ఉత్పత్తుల్లో చక్కెర శాతం ఎక్కువగా వుందన్న విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయంగా ఫుడ్స్ అండ్ బెవరేజెస్ రంగంలో అతిపెద్ద వాటిలో ఒకటైన నెస్లే తయారుచేసి, వివిధ దేశాల్లో విక్రయిస్తున్న దాదాపు 150 పిల్లల ఆహార ఉత్పత్తులను బెల్జియం లేబరేటరీలో పరీక్షించారు. ఆరు మాసాల శిశువులకు ఉపయోగించే అన్ని సెరిలాక్ ఉత్పత్తుల్లో భారత్‌లో ఒక్కో ప్యాకెట్‌లో అదనంగా 2.7గ్రాముల చక్కెర వున్నట్లు తేలింది. ఇథియోపియా, థాయిలాండ్‌ల్లో విక్రయించే ఉత్పత్తుల్లో దాదాపు ఆరు గ్రాముల మేర చక్కెర వుందని స్విస్ ఎన్‌జిఓ పబ్లిక్ అండ్ ఇంటర్నేషనల్ బేబీ ఫుడ్ యాక్షన్ నెట్‌వర్క్ నివేదిక వెల్లడించింది. అదే సమయంలో బ్రిటన్, జర్మనీల్లో విక్రయించే ఉత్పత్తుల్లో ఎలాంటి అదనపు చక్కెరలు లేవు. అంటే బహుళజాతి సంస్థల ఉత్పత్తుల్లో సంపన్న దేశాలకు ఒకలా పేద దేశాల్లో మరో విధంగా ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తున్నాయనీ, కార్పొరేట్ ధన దాహానికి భారత్ వంటి వెనుకబడిన దేశాల పిల్లల ఆరోగ్యం బలైపోతోందని తేటతెల్లమవుతోంది. కొన్నేళ్ల క్రితం మన దేశంలో వివాదాస్పదమైన మ్యాగీ నూడిల్స్ కూడా నెస్లే సంస్థ ఉత్పత్తే కావడం గమనార్హం. నెస్లే కంపెనీకి అంతర్జాతీయంగా తక్కువ, మధ్య తరగతి ఆదాయం గల దేశాల్లోనే ఈ విక్రయాలు ఎక్కువగా వున్నాయి. కేవలం బ్రెజిల్, భారత్‌లోనే 40శాతం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం. భారత్‌లో 2022 సంవత్సరంలో రూ.20వేల కోట్ల విలువ చేసే సెరిలాక్ ఉత్పత్తులను నెస్లే విక్రయించిందంటే నాసి రకం ఉత్పత్తితో ఎంతగా లాభాలార్జించిందో! పిల్లలకు ఉద్దేశించిన ఏ ఆహార ఉత్పత్తుల్లోనూ అదనపు చక్కెరను అనుమతించరాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసినప్పటికీ, భారత రెగ్యులేటర్లు మాత్రం బేబీ ఫుడ్‌లో అదనంగా సుక్రోజ్, ఫ్రక్టోజ్ పరిమిత మొత్తంలో కలిపేందుకు అనుమతించడం దారుణం. ఇప్పటికే భారత్ 'మధుమేహానికి రాజధాని'గా పేరుగాంచింది. రెండేళ్లలోపు పిల్లలకు వారి ఆహారంలో అదనపు ఉప్పు లేదా చక్కెర ఇవ్వరాదని, అందువల్ల వారు అనేక వ్యాధులకు గురవుతారని నిపుణులు అంటున్నారు. భారత్‌లో ఈ తరహా ముప్పు బాగా ఎక్కువగా వుందని, దాంతో పిల్లల్లో ఊబకాయం పెరుగుతోందని ప్రభుత్వ సర్వేల్లో వెల్లడైంది కూడా. ఇటీవల బోర్నవిటా ఉత్పత్తులపైనా వివాదం చెలరేగింది. ఈ నేపథ్యంలో తాజాగా స్విస్ ఎన్‌జిఓ నివేదికలోని విషయాలపై లోతైన దర్యాప్తు సాగాలి. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐని అందుకు ఆదేశించినట్టు వార్తలచ్చాయి. అయితే వారి పరిశీలన, దర్యాప్తుపై విశ్వసనీయత కొరవడుతోంది.

# అమెరికా పౌరసత్వాల్లో భారత్ రికార్డ్....!



**వాషింగ్టన్ :** అమెరికా పౌరసత్వాల్లో భారతీయులు రికార్డ్ సృష్టించారు. 2022లో 65,960 మంది భారతీయులు అధికారికంగా అమెరికా పౌరులుగా మారారు. తాజా కాంగ్రెషనల్ నివేదిక ప్రకారం..అమెరికాలో కొత్తగా పౌరసత్వాలు పొందినవారిలో మెక్సికో తర్వాత భారత్ రెండవ అతిపెద్ద మూలాధార దేశంగా ఉంది. యూఎస్ సెన్సెస్ బ్యూరోకు చెందిన అమెరికన్ కమ్యూనిటీ సర్వే డేటా ప్రకారం, 2022లో 4.6 కోట్ల మంది విదేశాల్లో జన్మించిన పౌరులు యునైటెడ్ స్టేట్స్‌లో నివసించినట్లు అంచనా. ఇది మొత్తం యూఎస్ జనాభా 33.3 కోట్లలో దాదాపు 14 శాతం. వీరిలో 2.45 మిలియన్ల మంది అంటే దాదాపు 53 శాతం మంది సహజ పౌరులుగా తమ స్థితిని నివేదించారు. ఇండిపెండెంట్ కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ ఏప్రిల్ 15 నాటి తాజా "యూఎస్ నేచురలైజేషన్ పాలసీ" నివేదిక ప్రకారం.. 2022 ఆర్థిక సంవత్సరంలో 9,69,380 మంది సహజసిద్ధమైన యూఎస్ పౌరులుగా మారారు. "మెక్సికోలో జన్మించిన వారు అత్యధిక సంఖ్యలో సహజీకరణలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారత్, ఫిలిప్పీన్స్, క్యూబా, డొమినికన్ రిపబ్లిక్ నుంచి వచ్చిన వ్యక్తులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు" అని నివేదిక పేర్కొంది.

## బిజెపికి బుద్ధి చెప్పాలి..!




**న్యూఢిల్లీ :** కేంద్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న బిజెపికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని ఇండియా బ్లాక్ నేతలు పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రక్షించుకో వాలంటే 'ఇండియా' బ్లాక్‌ను గెలిపించు కోవాలన్నారు. మోడీ నియంతృత్వానికి వ్యతిరేకంగా సాగే ఈ పోరాటంలో విజయం సాధించి తీరుతామన్నారు. మోడీ పదేళ్ల పాలన అన్ని తరగతుల ప్రజానీకాన్ని తీవ్ర కడగండ్ల పాల్జేసిందన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార?ండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం జార?ండ్ రాజధాని రాంచీలో ప్రభాత్ తారా గ్రౌండ్ వేదికగా 'ఇండియా' బ్లాక్ ఉల్గులాన్ న్యాయ ర్యాలీ నిర్వహించింది. సభా వేదికపై అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్ లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు కుర్చీలను ఖాళీగా ఉంచారు. ఇందులో పాల్గొన్న జెఎంఎం కార్యకర్తలు సోరెన్ మాస్క్‌లు ధరించి వచ్చారు. "జైలు కా తాలా తూటేగా, హేమంత్ సోరెన్ చుటేగా" (జైలు తాళం పగలగొడతాం. హేమంత్ సోరెన్‌ను విడుదల చేస్తారు), "జార?ండ్ జుకేగా నహీ" (జార?ండ్ తలవంచదు)" వంటి నినాదాలు హోరెత్తాయి. ఈ ర్యాలీలో మల్లికార్జున ఖర్గే (కాంగ్రెస్), తేజస్వి యాదవ్ (ఆర్జేడి), అఖిలేష్ యాదవ్ (సమాజ్‌వారి పార్టీ), ఫరూక్ అబ్దుల్లా (నేషనల్ కాంగ్రెస్), భగవంత్ సింగ్ మాన్ (పంజాబ్ ముఖ్యమంత్రి), చంపై సోరెన్ (జార?ండ్ సిఎం) వంటి అగ్ర నేతలతోబాటు జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి భార్య కల్పనా సోరెన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రావాల్ కూడా పాల్గొన్నారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కేరళలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి రావడంతో ఈ ర్యాలీకి హాజరుకాలేకపోతున్నానని, అయితే, ఈ ర్యాలీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హేమంత్ సోరెన్ భార్య కల్పన సోరెన్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు. దాన్ని ఆమె సభలో చదివి వినిపించారు.

## పదేళ్ల నాటి స్తోమత కూడా లేదు...!



**న్యూఢిల్లీ :** దేశంలో శ్రమ జీవుల కొనుగోలు శక్తి దారుణంగా పడిపోయిందని, పదేళ్ల కిందట ఉన్న కొనుగోలు స్తోమత కూడా ఇప్పుడు లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆదివారం ఆందోళన వ్యక్తం చేవారు. అనేక డేటాలు, సర్వేలు ఇదే విషయాన్ని నొక్కి చెబుతున్నాయని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వేతనాలు, ఆదాయాల పెరుగుదలలో క్షీణత, ద్రవ్యోల్బణం పెరుగదలలో వృద్ధి కారణంగా ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతోందని ఆయన విశ్లేషించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న పదేళ్ల సమయంలో వ్యవసాయ కార్మికుల వేతనాలు ప్రతీ ఏడాది 6.8 శాతం చొప్పున పెరిగాయని గుర్తు చేశారు. మోడీ ప్రధానిగా గత పదేళ్ల కాలంలో వ్యవసాయ కార్మికల వేతనాలు ప్రతీ ఏడాది 1.3 శాతం చొప్పున తగ్గిపోతూవస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ గణాంకాలే ఈ విషయాలను వెల్లడిస్తున్నాయన్నారు. దేశంలో కొనుగోలు శక్తి తగ్గిపోవడంతో ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేటు రంగం సిద్ధంగా లేదని అన్నారు. 'దేశంలో పెట్టుబడులు రికార్డు స్థాయిలో కనిష్ట స్థాయికి పడిపోయాయి. మన దీర్ఘ కాలిక వృద్ధికి ముప్పు వాటిల్లింది' అని జైరాం రమేష్ చెప్పారు. యుపిఎ పదేళ్ల కాలంలో జిడిపిలో పెట్టుబడులు 33.4 శాతంగా ఉంటే, మోడీ హయంలోని పదేళ్లలో జిడిపిలో పెట్టుబడులు 28.7 శాతం మాత్రమేనని జైరాం రమేష్ తెలిపారు.

## సీఏఏపై అమెరికా నివేదిక..
# భారత రాజ్యాంగ ఉల్లంఘన!




న్యూయార్క్: భారత ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చటం (సీఏఏ)లోని కొన్ని నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే అవకాశం ఉందని అమెరికా కాంగ్రెస్ (చట్టసభ)లోని స్వతంత్ర పరిశోధన విభాగం పేర్కొంది. నాలుగేళ్ల క్రితం భారత పార్లమెంట్ సాక్షిగా ఆమోదం పొందిన పౌరసత్వ సవరణ చట్టం( సీఏఏ) మార్చిలో అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సీఏఏలోని కొన్ని నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయని అమెరికాకు చెందిన కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) విభాగం ఓ నివేదిక ప్రచురించింది. 'పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)లోని కొన్ని కీలకమైన నిబంధనలు రాజ్యాంగాన్ని ఉల్లంఘింస్తున్నాయి. మూడు దేశాల నుంచి ముస్లింలు తప్ప మిగతా ఆరు మాతాలకు చెందిన వారికి పౌరసత్వం కల్పించటం రాజ్యాంగం ఉల్లంఘన. హిందూ మెజార్టీ దేశంలో ముస్లిం వ్యతిరేక అజెండా... భారత్ లౌకిక విధానం, అంతర్జాతీయ మానవ హక్కుల నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తోంది. భారత్‌లోని అధికార బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ చట్టం తీసుకువచ్చింది. కేవలం ఆమోదం పొందిన మతాలకు మాత్రమే సీఏఏ వర్తిస్తుంది. మిగతా వాటికి ఆ సౌలభ్యం లేదు. భారత్‌లోని లౌకిక ధర్మాన్ని దెబ్బతీసి హిందూ మేజార్టీ సమాజాన్ని స్థాపించాలని బీజేపీ ప్రయత్నం చేస్తోంది' అని కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) పేర్కొంది. కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్(సీఆర్ఎస్) వ్యక్తం చేసే భావాలు స్వాతంత్రమైనవి.. వాటితో అమెరికా కాంగ్రెస్‌కు సంబంధం లేదని తెలిపింది. ఇక.. మార్చిలో సీఏఏ అమలు నోటిఫికేషన్ విడుదలైన సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. భారత్ ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)పై తాము పరిశీలన చేస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు.. సీఏఏ అమలకు సంబంధించి అధికార బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశారు. సీఏఏను అమలు చేయవద్దని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. అయితే సీఏఏ అమలు వల్ల దేశంలో ఉన్న ప్రజలకు పౌరసత్వం రద్దు కాదని స్పష్టం చేసింది కేంద్ర ప్రభుత్వం.

## సిరియాలోని అమెరికా సైనిక స్థావరంపై రాకెట్ల దాడి!



పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం మరింత తీవ్రమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఇరాక్‌లోని ఓ ఇరాన్ అనుకూల సైనిక స్థావరంపై జరిగిన దాడులు మరవక ముందే ఇరాక్..సిరియాలోని అమెరికా స్థావరాలపైకి ఐదు రాకెట్లు ప్రయోగించినట్లు ఇద్దరు భద్రతా అధికారులు పేర్కొన్నారు. ఈశాన్య సిరియాలోని అమెరికా మిలిటరీ బేస్‌పై ఆదివారం ఇరాక్ ఐదు రాకెట్లను ప్రయోగించిందని తెలిపారు. ఇరాక్‌లోని జుమ్మర్ నగరం నుంచి సిరియాలోని అమెరికా మిలిటరీ బేస్‌పై రాకెట్ల ప్రయోగం జరిగినట్లు అంతర్జాతీయు మీడియా సైతం పేర్కొంది. ఇరాక్‌లో ఇరాన్‌కు మద్దతు ఇచ్చే గ్రూప్‌లు.. యూఎస్ దళాలపై ఫిబ్రవరిలో దాడులు చేయటం ఆపేసిన తర్వాత మళ్లీ తొలిసారి అమెరికా సైనిక స్థావరాలపై దాడులకు ప్రత్నించినట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఇరాక్ ప్రధాన మంత్రి మహమ్మద్ షియా అల్ సుదాని అమెరికా పర్యటన ముగిసిన మరుసటి రోజే ఈ దాడులు జరపటం గమనార్హం. జుమ్మర్ నగరంలో ఓ ట్రక్కులో రాకెట్ లాంచర్ అమర్చి ఉందని భద్రత వర్గాలు పేర్కొన్నాయి. అదే విధంగా యుద్ధ విమానాలు ఆకాశంలో ఉన్న సమయంలో కాల్పులు జరపని రాకెట్ల పేలుడుతో ట్రక్కులో మంటలు చెలరేగాయని ఓ సైనిక అధికారి పేర్కొన్నారు. 'మేము ఈ ఘటనపై పరిశీలన చేస్తే?.. తప్ప ట్రక్కుపై యుద్ధ విమానాలు బాంబు దాడి చేశాయని నిర్ధారించలేము. తదుపరి విచారణ కోసం ట్రక్కును స్వాధీనం చేసుకున్నాం. వైమానిక దాడి వల్లనే ట్రక్కు ధ్వంసమైనట్లు ప్రథమిక విచారణలో తేలింది' అని ఇరాక్ సైనిక అధికారి తెలిపారు. ఇరాక్‌లోని ఓ ఇరాన్ అనుకూల సైనిక స్థావరంపై ఐదు దాడులు జరిగిన విషయం తెలిసిందే. కాల్సోబేస్‌పై జరిగిన ఈ దాడుల్లో హషద్ అల్‌షాబీ గ్రూపునకు చెందిన ఒకరు చనిపోగా 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఐసిస్ ఉగ్రసంస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఈ గ్రూపు ఇరాక్‌లో పనిచేస్తోంది. మరోవైపు.. ఈ దాడికి తమకు ఎలాంటి సంబంధం లేదని అమెరికా స్పష్టంచేసింది. కాగా ఇస్ఫాహాన్ నగరంపై దాడి చేసింది ఇజ్రాయెలే అని తేలితే... ఆ దేశం తీవ్ర ప్రతీకార దాడులను ఎదుర్కోక తప్పదని ఇరాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇక.. ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది.

## 9 మంది ఎంపి
# అభ్యర్థులతో కాంగ్రెస్ జాబితా.....!



**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది మంది కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదలైంది. ఆదివారం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎపిలో 9, జారండ్‌కు చెందిన ఇద్దరు అభ్యర్థులతో కలిపి మొత్తం 11 మందితో కూడిన జాబితాను విడుదల చేశారు. ఎపికి సంబంధించి తొలి జాబితాలో 6, రెండో జాబితాలో ఐదు స్థానాలకు అభ్యర్థులను గతంలో ప్రకటించారు. ఇప్పుడు మూడో జాబితాలో తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించారు. పి పరమేశ్వరరావు (శ్రీకాకుళం), బొబ్బిలి శ్రీను (విజయనగరం), జంగా గౌతమ్ (అమలాపురం), గొల్లు కృష్ణ (మచిలీపట్నం), వల్లూరు భార్గవ్ (విజయవాడ), ఈద సుధాకర్‌రెడ్డి (ఒంగోలు), జె లక్ష్మీ నరసింహ యాదవ్ (నంద్యాల), మల్లికార్జున్ వజ్జల (అనంతపురం), బివి సమద్ షహీన్ (హిందూపురం)లను ప్రకటించారు.

## సినీ వినీలాకాశంలో ధృవతార సత్యజిత్ రాయ్

సత్యజిత్ రాయ్... సినిమాల గురించి ఏ కొంచెం అవగాహన ఉన్నా, ఈ పేరు సుపరిచితమే. ప్రపంచం లోని సినీ దర్శకులలో అగ్రశ్రేణికి చెందిన ప్రతిభాశాలి సత్యజిత్ రాయ్. దర్శకత్వం మటుకే కాక, కథారచన, స్క్రీన్ ప్లే, ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, సంగీత దర్శకత్వం, కళా దర్శకత్వం ఇలా సినిమాలకు సంబంధించిన శాఖలలోనే కాకుండా చిత్రకళ లోనూ, సాహిత్యం లోనూ సాటి లేని మేటిగా తనదైన ప్రత్యేకత చాటుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి. సత్యజిత్ రాయ్ (మే 2 1921–ఏప్రిల్ 23 1992) భారత దేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. అయన ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించారు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో జన్మించి ప్రెసిడెన్సీ కాలేజ్‌లో ఎకనామిక్స్ చదువుకున్న సత్యజిత్ 1940–41లో తమ కుటుంబానికి మిత్రుడైన రవీంద్ర నాథ ఠాకూర్ బతికుండగానే శాంతినికేతన్ వెళ్ళి చిత్రకళ అభ్యసించారు. సినిమాలూ, గ్రామఫోన్ రికార్డ్ల మోజుతో 1942లో కలకత్తాకు తిరిగి వచ్చారు. 1943 నుంచి సుమారు పన్నెండేళ్ళపాటు ఒక బ్రిటిష్ అడ్వర్టైజింగ్ కంపెనీలో పని చేశాక సినీ రంగంలో కాలు మోపారు. 1955లో పథేర్ పాంచాలీ సినిమాకు దర్శకత్వం వహించిన తరవాత దర్శకుడుగా దేశవిదేశాల్లో పేరు సంపాదించు కున్నారు. అంతకు ముందే కలకత్తా ఫిల్మ్ సొసైటీని స్థాపించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. 1949లో కలకత్తాకు వచ్చిన ప్రసిద్ధ ఫ్రెంచ్ దర్శకుడు ఝాఁ రెన్వార్ వెంట తిరిగి సమకాలీన సినిమా గురించి అవగాహన చేసుకున్నారు. సంవత్సరానికి ఒక సినిమా చొప్పున అతను దర్శకత్వం వహించిన సినిమాలన్నీ ప్రపంచ ప్రసిద్ధిని పొందాయి. కొన్ని బెంగాలీ సాహిత్యం నుంచి తీసుకున్న కథలైతే కొన్ని స్వయంగా రాసుకున్నవి. సీరియస్ కళాఖండాలే కాక పిల్లల కోసం సాహసాలూ, హాస్యంతో కూడిన సినిమాలూ తీశారు. సున్నితమైన హాస్యం, వ్యంగ్యం, వాస్తవిక జీవిత చిత్రణ, అపూర్వం అనిపించే సినీ పరిభాషా, కళా నైపుణ్యం అడుగడుగునా ఆయన సినిమాల్లో కనిపిస్తాయి. ప్రపంచంలోని ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లన్నీ ప్రత్యేకంగా అధ్యయనం చేసే దర్శకుల్లో రాయ్ ఒకరు. రవీంద్రుడి 'చారులతా' మొదలుకొని పిల్లల సినిమా 'గోపీ గాయేన్' వంటి జానపద చిత్రాలూ, హిందీలో ప్రేంచంద్ కథ ఆధారంగా 'శత్‌రంజ్ కే ఖిలాడీ', రవీంద్రనాథ ఠాకూర్ మీద అద్భుతమైన డాక్యుమెంటరీ ఒకటీ ఇలా ప్రతీ ఒక్కటీ కళాఖండం అనిపించేట్టుగా నిర్మించారు. ఆయనకు దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉండేది. తమ సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే, కేస్టింగ్, సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము – వంటివి కూడా ఆయనే చూసుకునేవారు. రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్పై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలనచిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది. కంప్యూటర్ ఫాంట్‌లు వ్యాప్తిలోకి రాకముందే రాయ్ బెంగాలీ అక్షరమాలలో కొత్త శైలులని ప్రవేశపెట్టారు. ఇది కాక సత్యజిత్ రాయ్ ప్రొఫెసర్ శొంకు అన్న మరో పాత్రని కూడా సృష్టించి నవలలు రాసారు. బెంగాలీ పిల్లల సాహిత్యంలో ఈ రెండు పాత్రలకి ఓ విశిష్ట స్థానం ఉంది.సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక "సందేశ్"ను చాలా ఏళ్ళు నిర్వహించాడు. బెంగాలీలో అనేక కథలూ, వ్యాసాలూ, నవలలూ కూడా రాశారు. సైన్స్ ఫిక్షన్, డిటెక్టివ్ సాహిత్యం మొదలైన ప్రత్యేక విషయాల గురించి కథలు రాసి, ఫేలూ దా మొదలైన పాత్రలతో జైసల్మేర్ కోట నేపథ్యంతో 'షోనార్ కెల్లా' వగైరా సినిమాలు కూడా తీశారు. బెంగాలీ సంస్కారాన్నీ, భారతీయతనూ ఒంట పట్టించుకుని ప్రపంచ స్థాయికి ఎదిగిన సత్యజిత్ రాయ్ ఏ ప్రక్రియను చేపట్టినా ప్రతిభా వంతంగా నిర్వహించ గలిగారు. తన చిన్నతనంలోనే ఆర్థర్ కోనన్ డాయిల్ డిటెక్టివ్ కథలనూ, ఎచ్.జి.వెల్స్ తదితరుల సైన్స్ ఫిక్షన్ సాహిత్యాన్నీ అభిమానించే వారు. సత్యజిత్ రాయ్ పిల్లల కోసం "ఫెలూదా" అన్న డిటెక్టివ్ ని సృష్టించారు. 1965 మొదలుకుని 1994 దాకా 35 ఫెలూదా నవలలు రాసారు. ఇందులో – ఫెలూదా, అతని కజిన్ తపేష్, జటాయు అని పిలువబడు లాల్ మోహన్ గంగూలీ ప్రధాన పాత్రలు. వీరు ముగ్గురు కలిసి పరిష్కరించే సమస్యల సంకలనమే ఫెలూదా కథలు. ఇది కాక సత్యజిత్ రాయ్ ప్రొఫెసర్ శొంకు అన్న మరో పాత్రని కూడా సృష్టించి నవలలు రాసారు. బెంగాలీ పిల్లల సాహిత్యంలో ఈ రెండు పాత్రలకి ఓ విశిష్ట స్థానం ఉంది.సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక "సందేశ్"ను చాలా ఏళ్ళు నిర్వహించాడు. అనేక అవార్డులు పుచ్చుకున్న రాయ్ 1992 లో ఆస్కార్ కూడా అందుకున్నారు. 40 ఏళ్ళు సినీరంగంలో ఓ వెలుగు వెలిగి, మరణించేందుకు 23 రోజుల ముందు ఆ పురస్కారాన్ని స్వీకరించి, ఆస్కార్ పురస్కాన్ని అందుకున్న తొలి భారతీయునిగా, ఆపైన భారతరత్న పురస్కారం పొందిన తొలి చలనచిత్ర రంగ ప్రముఖునిగా నిలిచారు. సత్యజిత్ రాయ్ మరణానంతరం భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆయన పై ఓ స్టాంపును విడుదల చేసింది. సినిమాలూ, గ్రామఫోన్ రికార్డ్ల మోజుతో 1942లో కలకత్తాకు తిరిగి వచ్చారు. 1943 నుంచి సుమారు పన్నెండేళ్ళపాటు ఒక బ్రిటిష్ అడ్వర్టైజింగ్ కంపెనీలో పని చేశాక సినీ రంగంలో కాలు మోపారు. 1955లో పథేర్ పాంచాలీ సినిమాకు దర్శకత్వం వహించిన తరవాత దర్శకుడుగా దేశవిదేశాల్లో పేరు సంపాదించు కున్నారు. అంతకు ముందే కలకత్తా ఫిల్మ్ సొసైటీని స్థాపించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. 1949లో కలకత్తాకు వచ్చిన ప్రసిద్ధ ఫ్రెంచ్ దర్శకుడు ఝాఁ రెన్వార్ వెంట తిరిగి సమకాలీన సినిమా గురించి అవగాహన చేసుకున్నారు.

# కిడ్నీలను పనితీరుపై ఉప్పు, చక్కెర ప్రభావం చూపుతాయా..?




సాధారణ ఆరోగ్యానికి అద్భుతమైన మూత్రపిండాల పనితీరును నిర్వహించడం చాలా ముఖ్యం ఎందుకంటే ఈ అసాధారణ అవయవాలు వ్యర్థాలను ఫిల్టర్ చేస్తాయి, మన శరీరంలో ద్రవ సమతుల్యతను నియంత్రిస్తాయి.ఆహార ఎంపికలు మూత్రపిండాల ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూపుతాయి, అనేక ఆహారాలలో కనిపించే రెండు ప్రాథమిక పదార్థాలు చక్కెర, ఉప్పు తరచుగా పరిశీలించబడతాయి. అధిక చక్కెర వినియోగం ఊబకాయం, మధుమేహం మరియు హృదయ సంబంధ వ్యాధులతో సహా వివిధ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. అయితే, మూత్రపిండాల ఆరోగ్యం విషయానికి వస్తే, చక్కెర యొక్క ప్రత్యక్ష ప్రభావం తక్కువగా ఉంటుంది. చక్కెర నేరుగా మూత్రపిండాలకు హాని కలిగించదు, కానీ మధుమేహం వంటి పరిస్థితులు, అధిక చక్కెర ఆహారం నుండి ఉత్పన్నమవుతాయి, కాలక్రమేణా మూత్రపిండాలు దెబ్బతింటాయి.ఎక్కువ ఉప్పు, చక్కెర మరియు మాంసం తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై అదనపు ఒత్తిడి ఉంటుంది, ఇది అధిక రక్తపోటు మరియు మధుమేహం వంటి పరిస్థితులకు దారితీస్తుంది, ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది. మరోవైపు, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు తృణధాన్యాలు వంటి మొక్కల ఆధారిత ఆహారాన్ని తినడం వల్ల చాలా పోషకాలు అందుతాయి మరియు మూత్రపిండాలపై అదనపు భారాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ రకమైన ఆహారం రక్తపోటును తగ్గిస్తుంది, చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది మరియు మీ మూత్రపిండాలు ఒత్తిడి లేకుండా పని చేస్తుంది.మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడానికి సోడియం, చక్కెర మరియు ప్రోటీన్లను ట్రాక్ చేయడం ముఖ్యం. అలాగే పొటాషియం మరియు ఫాస్ఫరస్ స్థాయిల సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం, ముఖ్యంగా కిడ్నీ వ్యాధితో బాధపడే వారికి.ప్రాసెస్ చేసిన వాటికి బదులుగా సహజమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల మీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. మీరు తినే దానిలో ఎక్కువ ఉప్పు లేదా చక్కెర దాగి ఉందో లేదో తెలుసుకోవడానికి ఎల్లప్పుడూ ఆహార ఉత్పత్తులపై పోషక లేబుల్ని తనిఖీ చేయండి. అలాగే, తగినంత నీరు తీసుకోవడం అలవాటు చేసుకోండి.

## ఇష్టంగా ఫాస్ట్ ఫుడ్ తింటున్నారా....!




ఫాస్ట్ ఫుడ్ అంటే ఇష్టపడని వారు ఉండరు. చాలా మంది ఎంతో ఇష్టంగా బయటకు వెళ్లి ఫాస్ట్ ఫుడ్ తిని వస్తారు. ఇంకొందరు ఇంట్లో వంట కూడా చేయకుండా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నుంచి పార్సిల్ తెచ్చుకొని ఇష్టంగా తింటూ ఉంటారు.అయితే తాజాగా చేసిన ఓ సర్వేలో షాకింగ్ విషయాలు వెల్లడి అయ్యాయి.చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్, ఇతర ఫాస్ట్ ఫూడ్ వల్ల దీర్ఘకాలికంగా మెదడు దెబ్బ తినవచ్చని, ఇది మన పైనే కాకుండా రాబోయే తరాలపై కూడా ప్రభావం చూపుతోందని వారు పేర్కొన్నారు. అయితే చికాగోకు చెందిన యూనివర్సిటీ వారు రెస్టారెంట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లోని ఫుడ్‌ను ఎలకలకు తినిపించి అధ్యయనం చేశారు. ఆహారం తిన్న ఎలుకల కాలేయంలో వాపు, జ్ఞాపకశక్తి తగ్గడం, అలాగే దీర్ఘకాలంలో డిమెన్షియాకి కారణం అవ్వడం గుర్తించారు. అయితే ఇలా ఎందుకు జరుగుతుందని సెర్చ్ చేయగా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎక్కువగా వేడి చేసిన నూనెను, పదే పదే వాడుతారు, దీని వలన మెదడు దెబ్బతిన్నట్లు వారు తెలిపారు. అంతే కాకుండా ఈ ఆహారం తిన్న ఎలుక పిల్లల్లో కూడా అదే సమస్య కనిపించిందంట. దీంతో అలాంటి ఫుడ్ తినకూడదని పరిశోధకులు తెలుపుతున్నారు. ముఖ్యంగా నువ్వుల నూనె, సన్ ఫ్లవర్ ఆయిల్ మళ్లీ మళ్లీ వేడి చేసినపుడు కాలేయంలో ఆక్సిడేషన్ ఒత్తిడి, ఇన్ఫ్లమేషన్ పెరిగింది. పెద్దపేగుల్లో సమస్యలు, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి న్యూరో డిజెనరేటివ్ వ్యాధులు ఏర్పడే ప్రమాదం ఉదని, అందువలన ఫాస్ట్ ఫుడ్, రెస్టారెంట్ ఫుడ్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని వారు పేర్కొన్నారు.

## తాటి ముంజలు: ఇన్నిసమస్యలకు చెక్..!

వేసవికాలం వచ్చిందంటే చాలు కొన్ని కొన్ని పండ్లు మాత్రం ఈ సీజన్లోని దొరుకుతూ ఉంటాయి. అలాంటి వాటిలో తాటి ముంజలు కూడా ఒకటి.. వీటికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నది.ఇవి తినడానికి తియ్యగా చాలా సాఫ్ట్ గా ఉన్నప్పటికీ చాలామంది వీటిని తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. ఇలా తాటి ముంజలు తినడం వల్ల శరీరానికి చాలా ఉపయోగాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎలాంటి అధిక వేడినైనా సరే శరీరాన్ని చల్లబరిచే తత్వం ఈ తాటి ముంజలలో ఎక్కువగా ఉంటుందట.తాటి ముంజలలో ఎక్కువగా విటమిన్స్, ఖనిజాలు, మినరల్స్ వంటివి పుష్కలంగా లభిస్తాయి. అందుచేతనే వీటిని తినడం వల్ల శరీరానికి హైడ్రేట్ గా ఉంటుంది. తాటి ముంజలలో ఎక్కువగా నీటి శాతమే ఉంటుంది. అందుచేతనే వీటిని తిన్నా కూడా మన శరీరం డిహైడ్రేట్ కాకుండా ఉంటుందట. తాటి ముంజలు తినడం వల్ల శరీరంలో ఉండే రోగనిరోధక శక్తి కూడా తగ్గదు.. ఎవరికైనా దగ్గు ,జలుబు ఉంటే వాటిని అమాంతం దూరం చేస్తాయి. డయాబెటిస్ రోగులు సైతం తాటి ముంజలు పైన తోలు తీయకుండా తినడం వల్ల షుగర్ లెవెల్స్ పెరగవు. తాటి ముంజలలో ఎక్కువగా క్యాలరీలు ఉండవు కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు వీటిని తినడం చాలా మంచిది.. అంతేకాకుండా ఇందులో ఉండేటువంటి యాంటీ ఆక్సిడెంట్ల వల్ల చర్మం మృదువుగా మారడమే కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.



## సరైన నిద్రలేదంటే డయాబెటిస్ ప్రమాదం..!




తక్కువ నిద్ర లేదా నిద్రలేమి వివిధ అనారోగ్యాలకు కారణం అవుతుందన్న విషయం తెలిసిందే. అయితే కనీసం ఆరు గంటలకంటే తక్కువగా నిద్రపోయే వారిలో టైప్ -2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది.స్టడీలో భాగంగా పరిశోధకులు సుమారు 2,50,000 మందికి సంబంధించిన హెల్త్ డేటాను యూకే బయో బ్యాంక్ నుంచి సేకరించి విశ్లేషించారు. కొందరిని స్వయంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు ఆరుగంటకంటే తక్కువగా నిద్రపోయే వారిలో టైప్ -2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 16 శాతం ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు.నిద్ర, మధుమేహం మధ్య ఎలాంటి సంబంధం ఉంది? ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతుందనే విషయాన్ని తెలుసుకోవడానికి రీసెర్చర్స్ పలువురు పార్టిసిపెంట్స్‌ను అబ్జర్వ్ చేశారు. 24 గంటల్లో ఎంత సేపు నిద్రపోతున్నారని అడిగారు. యావరేజ్‌గా ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోవడం అనేది సాధారణ ఆరోగ్య లక్షణం అయినప్పటికీ, ఈ సందర్భంగా పరిశోధకులు మైల్డ్ స్లీప్ (ఆరు గంటలు), మోడరేట్ స్లీప్ (ఐదు గంటలు), అలాగే ఎక్స్‌ట్రీమ్ స్లీప్ (మూడు నుంచి నాలుగు గంటలు) ఇలా.. మూడు కేటగిరీలుగా విభజించి అబ్జర్వేషన్ కొనసాగించారు.

## మైగ్రేన్ సమస్యకి న్యూరో స్టిమ్యులేటర్ ఇంప్లాంట్‌తో చెక్?



ఇటీవల జీవన విధానంలో వచ్చే మార్పుల వలన, అధిక పని ఒత్తిడి, విశ్రాంతి లేకపోవడం, మానసిక ఇబ్బందుల కారణంగా చాలా మంది విపరీతమైన తలనొప్పితో బాధపడుతున్నారు.ఈ సమస్య కారణంగా ఏ పని సరిగ్గా చేయలేకపోతుంటారు. కొందరు దీర్ఘకాలికంగా ఈ సమస్యతో బాధపడుతున్నారు. అయితే వీరు వైద్యులను సంప్రదించి ట్రిట్‌మెంట్ తీసుకున్నప్పటికి తాత్కలిక ఉపశమనమే తప్ప సమస్య నుంచి విముక్తి లభించడం లేదని చింతిస్తున్నారు. ఈ సమస్యకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ వైద్యులు చేసిన ట్రీట్మెంట్ సక్సెస్ అయిందని సమాచారం. మైగ్రేన్‌తో బాధపడుతున్న మారిషస్‌కు చెందిన 24 ఏళ్ల మహిళ పలు దేశాల్లో తన సమస్యకు చికిత్స తీసుకున్నా పూర్తిస్థాయిలో నయం కాకపోవడంతో ఆమె హైదరాబాద్‌కు వచ్చి ఏఐజీ వైద్యులను సంప్రదించారంట. అప్పుడు ఏఐజీ వైద్యులు ఆమెకు పేస్‌మేకర్ మాదిరిగా న్యూరో స్టిమ్యులేటర్ ఇంప్లాంట్ ద్వారా మైగ్రేన్‌కు చికిత్స అందించారు. సీనియర్ కన్సల్టెంట్ క్రానిక్ పెయిన్, న్యూరోమాడ్యులేషన్ నిపుణులు డాక్టర్ సిద్ధార్థ్ చావలి, న్యూరో సర్జరీ విభాగం డైరెక్టర్ డాక్టర్ సుబోధ్ కలిసి బాధితురాలిని పరిశీలించారు. ఆ తర్వాత ఆమెకు హై సర్వైకల్ స్పైనల్ కార్డ్ స్టిమ్యులేటర్ ఇంప్లాంటేషన్ ప్రక్రియతో చికిత్స చేయాలని నిర్ణయించుకున్నారంట. అయితే శరీరంలో ఎక్కడ నొప్పి కలిగిన ఆ సంకేతాలు మెదడుకు అందుతాయని.. న్యూరో స్టిమ్యూలేటర్ ద్వారా నొప్పికి సంబంధించిన సంకేతాలు మెదడుకు చేరుకోక ముందే అడ్డుకుని ఉపశమనం కలిగించే అవకాశం ఉందని గమనించారు. ఈ చికిత్సా పద్ధతినే మారిషస్ మహిళకు చేశారు. న్యూరో స్టిమ్యూలేటర్ ఇంప్లాంట్ ద్వారా చికిత్స సక్సెస్ అవటమనేది ఆసియాలోనే తొలిసారి అని ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర రెడ్డి తెలిపారు.

## తమలపాకు తింటే ఎన్ని లాభాలో...




ఛాతీలో కఫం, ఊపిరితిత్తుల సమస్యలు, ఆస్తమా బాధితులకు తమలపాకు అద్భుతమైన నివారణ. ఇందుకోసం తమల ఆకుపై కొద్దిగా ఆవాల నూనె రాసి, వేడి చేసి ఛాతీపై ఉంచితే రద్దీ తగ్గుతుంది.మీరు కొన్ని ఆకులను నీటిలో ఉడకబెట్టవచ్చు, రెండు కప్పుల నీటిలో ఏలకులు, లవంగాల, దాల్చినచెక్క వేసి నీరు సగానికి తగ్గేవరకు మరిగించాలి. ఆపై ఈ ద్రావణాన్ని రోజుకు రెండు, మూడుసార్లు తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెప్పారు.తమలపాకులు నొప్పిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పాన్ ఆకుల పేస్ట్‌ను గాయాలపై రాస్తే వెంటనే పెయిన్ నుంచి ఉపశమనం లభిస్తుంది. తమలపాకుల రసం తాగడం వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. చర్మ సంబంధిత సమస్యలు ఉన్నవారికి తమలపాకులు అద్భుతాలు చేస్తాయి. ఎందుకంటే ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి.భోజనం చేసిన తర్వాత తమలపాకు నమలడం వల్ల మీ జీర్ణక్రియతోపాటు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, పోషకాలు ప్రేగులను క్లీన్ చేస్తాయి. పాన్ ఆకులు నమలడం వల్ల మీ నోటి దుర్వాసన దూరమవుతుంది. అంతేకాదు.. దంతాల్లో క్యావిటీస్, దంతక్షయాన్ని అరికట్టి నోటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. జంక్ ఫుడ్ , ఫాస్ట్ ఫుడ్ , ఆయిల్ ఫుడ్ వంటివి తీసుకోవడం వల్ల కడుపులో కలిగే ఇబ్బందిని తమలపాకు దూరం చేస్తుంది. తమలపాకు నమలడం వల్ల అజీర్ణం, మలబద్ధకం సమస్యలను దూరం చేస్తుంది. అంతేకాదు.. తమలపాకుని సాధారణంగా మౌత్ ఫ్రెషనర్‌గా పరిగణిస్తారు. తమలపాకులు నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. ఇందులోని యాంటీ మైక్రోబియల్ లక్షణాలు మీ నోటి దుర్వాసనను తొలగిస్తాయి. శ్వాస సమస్యలు ఉన్నవారు తమలపాకులతో పాటు లవంగాలను నీళ్లలో వేసి బాగా మరిగించి తాగాలి. దీని వల్ల చాలా వరకు ఉపశమనం పొందుతారు. అలాగే, గుండె జబ్బులతో బాధపడే వారికి కూడా తమలపాకు ఎంతో మేలు చేస్తుంది. తమలపాకు రసం తాగడం వల్ల గుండె జబ్బులకు మేలు చేస్తుంది. తమలపాకులు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి మీరు కొన్ని ఆకులను నీటిలో ఉడకబెట్టవచ్చు, రెండు కప్పుల నీటిలో ఏలకులు, లవంగాల, దాల్చినచెక్క వేసి నీరు సగానికి తగ్గేవరకు మరిగించాలి. ఆపై ఈ ద్రావణాన్ని రోజుకు రెండు, మూడుసార్లు తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెప్పారు.తమలపాకులు నొప్పిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పాన్ ఆకుల పేస్ట్‌ను గాయాలపై రాస్తే వెంటనే పెయిన్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

## ఈ చెట్టు వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో...



సహజంగానే ప్రకృతి ఎన్నో ఔషధాలను విటమిన్లు, మినరల్స్‌ను అందిస్తుంటుంది. ఆకులు, కూరగాయలు, పండ్లతో మనుషుల ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు అందుతాయి.అంతే కాదు ఎన్నో ఉపయోగాలు కూడా ఉంటాయి. ప్రకృతి అందించే వాటిలో మునగ చెట్టు కూడా ఒకటి. దీన్ని ఒక అద్భుతమైన చెట్టుగా పరిగణిస్తారు. నీరు ఉండే స్థలంలో ఈ చెట్టు ఎక్కువగా పెరిగి రైతులకు అధిక ఆదాయాన్ని సంపాదించి పెడుతుంది. మునగ కాయలు, ఆకులు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి.ఒక్క మునగాకు తిన్నా కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇందులో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అంతేకాదు రక్తహీనతకు కూడా మంచి ఔషధంగా పనిచేస్తుందట. అయితే మునగాకు ఉత్పత్తిలో మన దేశం మొదటి స్థానంలో ఉందని చెబుతున్నాయి గణాంకాలు. ఈ మునగ తోటల పెంపకం వల్ల ఆదాయం, ఆరోగ్యం రెండు చేపట్టవచ్చు. మరి ఈ మునగ తోటల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, తోట విలువ ఆధారిత పదార్థాల తయారీ గురించి కూడా తెలుసుకుందాం. రక్తహీనత సమస్యను తగ్గించడానికి ఐరన్ మాత్రలను వాడుతుంటారు ప్రజలు. కానీ దీనికి బదులు మునగ ఆకు పొడిని తీసుకుంటే రక్తహీనత సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చుట. పాలకంటే మునగాకులో నాలుగు రెట్ల కాల్షియం, రెండు రెట్లు అధికంగా జీర్ణం అయ్యే ప్రోటీన్లు ఉంటాయట. దీనివల్ల కాల్షియం సప్లిమెంట్ ల మాదిరి కూడా ఈ మునగ ఆకు ఉపయోగపడుతుంది. ఇక మునగ కాయలను పప్పులో వేసుకొని లేదా విడిగా వీటిని కూరగా కూడా చేసుకొని తిన్నా మంచి ప్రయోజనం ఉంటుంది.





# రాజాసాబ్ చిత్రీకరణలో ఆలస్యం

అగ్ర నటుడు ప్రభాస్ చాలా సినిమాలతో చాలా బిజీగా వున్నారు. ఒకపక్క 'కల్కి 2898ఏడి' ముగింపు దశలో వుంది ఆ సినిమాకోసమని విదేశాలకు కూడా వెళ్లి వచ్చారు, ఇంకోపక్క 'సలార్ 2' షూటింగ్ కూడా చెయ్యాలి. ఈ రెండు సినిమాలు ఇలా ఉంటే ఇంకో సినిమా 'ది రాజా సాబ్' సినిమా కూడా చిత్రీకరణ ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి మారుతి దర్శకుడు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు. జనవరిలో ఈ సినిమా నుండి ప్రభాస్ మొదటి చిత్రాన్ని కూడా విడుదల చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే.

అయితే ఇప్పుడు ఈ సినిమా చిత్రీకరణ చాలా నత్త నడకగా సాగుతోందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంజయ్ దత్ ఒకరోజు చిత్రీకరణలో పాల్గొంటే ఇంకో రోజు తనకి వొంట్లో బాగోలేదని చిత్రీకరణకు రావటం లేదని తెలుస్తోంది. అదీ కాకుండా సంజయ్ దత్ కి సహాయకులుగా చాలామంది వున్నారని, వాళ్లందరికీ కూడా నిర్మాణ సంస్థ నుండే జీతాలు వెళతాయని అంటున్నారు. అందువలన అతను సరిగ్గా రాకపోవటంతో చిత్రీకరణకు అయ్యే ఖర్చు చాలా వృధా అవుతోందని, దీనివలన ఈ సినిమా బ్జడెట్ విపరీతంగా పెరిగిపోతోందని కూడా పరిశ్రమలో అనుకుంటున్నారు. సంజయ్ దత్ కి అత్యధిక పారితోషికంతో పాటు, అతను హైదాబారాబాదు నుండి ముంబై, మళ్ళీ తిరుగు

TELUGU - HINDI - TAMIL - KANNADA - MALAYALAM

# విడుదలకు ముందే పుష్పది రూల్-2 రికార్డులు



'పుష్ప-2 ది రూల్' సినిమా కోసం ప్రేక్షకలోకం ఏ విధంగా ఎదురుచూస్తుందో తెలియంది కాదు. 'పుష్ప ది రైజ్' తో ప్రపంచ సినీ ప్రేమికులను అలరించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . 'పుష్ప 2 ది రూల్'తో నిజంగా రూల్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి వినబడుతోన్న బిజినెస్ వార్తలు చూస్తుంటే.. ఇది కదా రూల్ అంటే.. అని అల్లు అర్జున్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ బర్త్‌డేని పురస్కరించుకుని విడుదల చేసిన టీజర్ రికార్డులు క్రియేట్ చేసి యూట్యూబ్‌లో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిస్తే.. తాజాగా ఈ చిత్ర డిజిటల్ రైట్స్ ఆల్ టైమ్ రికార్డ్ ధరకు అమ్ముడైనట్లుగా పరిశ్రమవర్గాల్లో టాక్ నడుస్తోంది.

ఇప్పటికే 'పుష్ప2 ది రూల్' సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను రికార్డు స్థాయిలో రూ. 200 కోట్లకు అనిల్ తడాని సొంతం చేసుకున్నట్లుగా తెలుస్తుండగా.. ఇప్పుడు డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ రూ. 250 కోట్ల వరకు కోట్ చేసినట్లుగా సినీ సర్కిల్స్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇది నిజమే అయితే మాత్రం అల్లు అర్జున్ ఆల్ టైమ్ రికార్డ్ సాధించినట్లే. ఇంతకు ముందు రూ. 170 కోట్లతో ఆర్ఆర్ఆర్ సినిమా పేరు మీద ఈ రికార్డ్ ఉంది. ఆ రికార్డును చెరిపేస్తూ.. 'పుష్ప 2 ది రూల్' అన్ని భాషలకు కలిపి డిజిటల్ రైట్స్ రూ. 300 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉన్నట్లుగా టాక్ వినబడుతోంది. దీంతో.. ఇదొక్కటి చాలు.. పుష్పరాజ్ రూల్, రూలింగ్‌పై ఎలాంటి క్రేజ్ ఉందో చెప్పడానికి.. అనేలా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తుండటం విశేషం. ఐకాన్‌స్టార్ నటన, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, మైత్రీ నిర్మాణ విలువలు, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఇలా ప్రతీది 'పుష్ప' సినిమాను ప్రపంచానికి చేరవేశాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పుష్పరాజ్ ఆడే గంగమ్మ జాతర కోసం.. సినీ ప్రపంచమే వెయిట్ చేస్తుందంటే..

అస్సలు ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. ప్రస్తుతం ఈ

# సారంగదరియా చిత్రం నుంచి సాగ్ విడుదల

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజా రవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాతో పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సైజా క్రియేషన్స్‌పై ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే సినిమా నుంచి 'అందుకోవా..' అంటూ సాగే పాటను విడుదల చేయగా యూత్‌ను ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా హీరో శ్రీవిష్ణు చేతుల మీదుగా మేకర్స్ టీజర్ విడుదల చేయించారు. మధ్యతరగతి కుటుంబంలో జరిగే చిన్ని చిన్ని ఎమోషన్స్, గొడవలు, ప్రేమ, కుటుంబ భావోద్వేగాలు ఇలా అన్ని ఎలిమెంట్స్ కలిపితే ఎలా ఉంటుందో ఈ టీజర్ అలా సాగింది. రాజా రవీంద్ర చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో తండ్రి పాత్రలో కొత్తగా కనిపిస్తున్నాడు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల ప్రియా, కాదంబరి కిరణ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎబెనెజర్ పాల్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వినయ్ కొట్టి, కెమెరా: సిద్దార్థ స్వయంభు.



# కొడుకు పుట్టాక మార్పు వచ్చిందన్న నిఖిల్



తండ్రి అయిన తర్వాత తనలో ఎంతో మార్పు వచ్చిందని హీరో నిఖిల్ అన్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా.. ఇంట్లో వాళ్లతో సమయం గడపడానికే ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన కుమారుడి కోసం కొన్ని అలవాట్లను మార్చుకున్నట్లు తెలిపారు. 'మా అబ్బాయి పేరు ధీర సిద్ధార్థ్. వాడు పుట్టిన దగ్గర నుంచి తన కోసమే సమయాన్ని కేటాయిస్తున్నాను. ఎంతో త్వరగా పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. పిల్లాడి బాధ్యతను పంచుకోవడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. వారానికి ఒక్కసారైనా పార్టీకి వెళ్లడం నాకు అలవాటు. ఇప్పుడు పూర్తిగా వెళ్లడం మానేశాను. తల్లిదండ్రులుగా మారిన తర్వాత కొన్ని అలవాట్లను వదులుకోవాల్సి వస్తుంది. పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలంటే కొన్నిటికి దూరం కావాలి. ఇప్పుడు నేను అన్నిరకాలుగా ఆనందంగా ఉన్నాను. నా జీవితం ఇలా ఉంటుందని 15 ఏళ్ల క్రితమే ఎవరైనా చెబితే ఇన్ని సంవత్సరాలు ఇంత ఒత్తిడికి గురయ్యేవాడిని కాదు' అని చెప్పారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. నభానటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

# 'లిమిట్స్ క్రాస్ చేయకు'.. నటుడికి ఇస్మార్ట్ బ్యూటీ వార్నింగ్!

టాలీవుడ్ యంగ్ హీరో రామ్ పోతినేని ఇస్మార్ట్ శంకర్ మూవీతో హీరోయిన్ నభా నటేష్ ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన విషయం తెలిసిందే

లిమిట్స్ క్రాస్ చేయకు.. నటుడికి ఇస్మార్ట్ బ్యూటీ వార్నింగ్!

టాలీవుడ్ యంగ్ హీరో రామ్ పోతినేని ఇస్మార్ట్ శంకర్ మూవీతో హీరోయిన్ నభా నటేష్ ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ సినిమాతో ఓ రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది. ఇక కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో సినీ ఇండస్ట్రీకి అనూహ్యంగా దూరమైంది. ఇప్పుడు పూర్తిగా కోలుకోవడంతో మళ్లీ బిజీగా మారుతోంది. మెల్లమెల్లగా అవకాశాలు అందుకుంటోంది. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ స్వయంభులో నటిస్తోంది నభ. ఇటీవల ఆమె బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో పాటు నభా నటేష్.. కమెడియన్ ప్రియదర్శితో మరో సినిమా చేస్తున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు ప్రియదర్శికి, నభకు సోషల్ మీడియాలో జరిగిన మాటల యుద్ధం వైరల్ గా మారింది!నభ లేటెస్ట్ గా హీరో ప్రభాస్ వాయిస్ తో డబ్ స్మాష్ వీడియో చేసి పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ వీడియోకు తాజాగా స్పందించిన ప్రియదర్శి.. వావ్ సూపర్ డార్లింగ్ కిర్రాక్ ఉన్నావంటూ రిప్లై ఇచ్చారు. దీంతో ఐపీసీ సెక్షన్ 354ఏ ప్రకారం పరిచయం లేని ఒక లేడీని డార్లింగ్ అని పిలవడం లైంగిక వేధింపులతో సమానమని రాసి ఉన్న ఒక ఇమేజ్ తో రిప్లై ఇచ్చింది నభ. మిస్టర్.. కామెంట్ చేసే ముందు మాటలు జాగ్రత్త అని కూడా చెప్పింది.భామలకు కష్టంగానే ఉందా?

అయితే మనకు పరిచయం లేదని విషయం నాకు తెలియదు, మీరు మాత్రం డార్లింగ్ అనేయొచ్చు, మేం అంటే సెక్షన్లా అని ప్రియదర్శి ప్రశ్నించారు. లైట్ తీసుకో డార్లింగ్ అని మరో కామెంట్ పెట్టారు. దీంతో లిమిట్స్ దాటి ప్రవర్తించకు, తర్వాత చూసుకుందాం అని నభా నటేష్ కాస్త కోపంగా రిప్లై ఇచ్చింది! ఇప్పుడు నభా నటేష్, ప్రియదర్శి చాట్ ఫుల్ వైరల్ గా మారగా.. రకరకాలుగా స్పందిస్తున్నారు నెటిజన్లు.

చాలా మంది నెటిజన్లు.. ప్రియదర్శి, నభ మధ్య నిజంగానే మాటల యుద్ధం జరిగిందని అనుకుంటుండగా.. ఇంకొందరు ఇదొక ప్రమోషనల్ స్టంట్ అని చెబుతున్నారు. ప్రియదర్శి, నభా నటేష్ చేస్తున్న సినిమా టైటిల్ డార్లింగ్ అయి ఉంటుందని అనుమానపడుతున్నారు. అందుకే ఇలా కావాలనే ప్రమోట్ చేస్తున్నారని చెబుతున్నారు. మరి ఇందులో నిజమెంతో తెలియాలంటే మూవీపై ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి.

గరుడ వార్త


# ఎలాన్ మస్క్ భారత పర్యటన వాయిదా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏమన్నారంటే..




ప్రపంచంలోనే అతిపెద్ద ఈవీ కంపెనీ టెస్లా సీఈవో భారత్ పర్యటన వాయిదా పడింది. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ధృవీకరించారు. కొన్ని కారణాల వల్ల తాను భారత్‌కు రాలేకపోతున్నానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ఆర్థిక మంత్రి నిర్మాణ్ సీతారామన్ ప్రకటన తెరపైకి వచ్చింది. తయారీ మరియు సేవలకు భారతదేశాన్ని ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు కేంద్రం విధానాలను సిద్ధం చేసిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం తెలిపారు. దేశీయ మార్కెట్ కోసమే కాకుండా ఎగుమతి కోసం కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు. అమెరికా పారిశ్రామికవేత్త ఎలోన్ మస్క్ ప్రధాని నరేంద్ర మోదీతో తన భేటీని వాయిదా వేయడంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. పెట్టుబడులను పెంచేందుకు, విధానాలు రూపొందించామన్నారు. తయారీదారులు, పెట్టుబడిదారులు వచ్చి భారతదేశం కోసం మాత్రమే కాకుండా ఇక్కడ నుండి ఎగుమతి చేయడానికి కూడా మేము కోరుకుంటున్నాము అని అన్నారు. పాలసీల ద్వారా తయారీదారులు, పెట్టుబడిదారులను ఆకర్షించడానికి మేము ప్రయత్నిస్తాము. కంపెనీ గురుతర బాధ్యతల కారణంగా తన భారత పర్యటన ఆలస్యమవుతోందని మస్క్ తెలిపారు. పెద్ద కంపెనీలు భారత్‌కు రావడానికి ఆసక్తి చూపినప్పుడు, వారు ఇక్కడికి వచ్చి పెట్టుబడులు పెట్టేలా ఆకర్షణీయంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి సీతారామన్ చెప్పారు. ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ఆర్థిక మంత్రి నిర్మాణ్ సీతారామన్ ప్రకటన తెరపైకి వచ్చింది.

# చైనా నుంచి పెరిగిన భారత దిగుమతులు



**న్యూఢిల్లీ :** చైనా దిగుమతులపై ప్రేలాపణలు చేసే బిజెపి సర్కార్ ఆ దేశం ఉత్పత్తుల కొనుగోళ్లను మరింత పెంచింది. విదేశీ వస్తువులను భారీగా అడ్డుకుంటామని.. స్వదేశీ భజనా చేసే పాలకులు ఆచరణలో మరో విధంగా వ్యవహారిస్తున్నారు. పొరుగు దేశం చైనా నుంచి భారత్ దిగుమతులు అమాంతం పెరగడమే ఇందుకు నిదర్శనం. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో చైనా నుంచి భారత్ 101.75 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.50 లక్షల కోట్లు) విలువ చేసే దిగుమతులు చేసుకుందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు చెబుతున్నాయి. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 3.29 శాతం పెరిగాయి. చైనా నుంచి ఇతర ప్రపంచ దేశాల దిగుమతులు క్షీణించగా.. భారత దిగుమతులు పెరగడం గమనార్హం. ఆ దేశానికి భారత ఎగుమతులు 8.07 శాతం పెరిగి కేవలం 16.67 బిలియన్ డాలర్లు (రూ.1.38 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. ఎగుమతులు తక్కువగా ఉండి.. దిగుమతులు పెరగడంతో భారత్‌కు 85 బిలియన్ డాలర్ల(రూ.7 లక్షల కోట్లు) పైగా వాణిజ్య లోటు నమోదయ్యింది. కాగా.. మరోవైపు 2023 క్యాలెండర్ సంవత్సరంలో చైనా దిగుమతులు 5.5 శాతం తగ్గాయి. భారత ఎగుమతులు 7.1 శాతం పెరిగాయి. ముడి ఇనుప ఖనిజం, పత్తి నూలు, క్వార్ట్జ్, ముడి అల్యూమినియం ఉత్పత్తులు చైనాకు అధికంగా ఎగుమతి చేయబడ్డాయి. చైనా నుంచి దిగుమతి చేసుకున్న వాటిల్లో అన్ని రకాల మెషనరీలు ఉండగా.. వీటి వాటా 50 శాతంగా ఉంది. ప్లాస్టిక్, రసాయనాలు, స్టీల్, స్టీల్ ఉత్పత్తులు, ఎరువులు అధికంగా దిగుమతి అయ్యాయి.

# చైనాలో మళ్లీ తగ్గిన టెస్లా కార్ల ధరలు..!




**బీజింగ్ :** చైనాలో తమ విద్యుత్తు కార్ల ధరలన్నింటినీ టెస్లా తగ్గించింది. అప్‌డేటెడ్ మోడల్ 3 ధరను 14,000 యువాన్లు తగ్గించి 2,31,000 యువాన్లు చేసింది.మోడల్ వై ధర 2,49,000 యువాన్లు , మోడల్ ఎస్ ధర 6,84,900 యువాన్లు, మోడల్ ఎస్ ప్లెయిడ్ ధరను 8,14,900 యువాన్లకు కుదించింది. ఇటీవల అమెరికాలోనూ వివిధ మోడళ్ల ధరను టెస్లా తగ్గించింది. (1 యువాన్ దాదాపు రూ.11.70కు సమానం). రెగ్యులర్ మోడల్ ఎక్స్ ధర ప్రస్తుతం చైనాలో 7,24,900 యువాన్లకు చేరింది. దీంట్లో ప్లెయిడ్ వేరియంట్ ధర రూ.8,24,900గా ఉంది. అలాగే బీమా ప్రీమియం రాయితీ వంటి ప్రత్యేక ప్రోత్సాహకాలను కూడా జత చేసింది. బీవైడీ వంటి చైనా బడా కంపెనీల నుంచి టెస్లాకు తీవ్ర పోటీ ఎదురవుతోంది. మరోవైపు ఇటీవల గిరాకీ కూడా గణనీయంగా పడిపోయింది. ఈ నేపథ్యంలోనే కస్టమర్లను ఆకట్టుకునేందుకు టెస్లా ధరలను తగ్గించాలని నిర్ణయించింది. జనవరిలోనూ మోడల్ 3, వై ధరలను కుదించింది. 'మోడల్ వై'పై ఫిబ్రవరిలో రాయితీ ప్రకటించింది. చైనాలో టెస్లాకు గట్టి పోటీనిస్తున్న బీవైడీ సైతం ఫిబ్రవరిలో కొన్ని మోడళ్ల కార్లపై భారీ రాయితీ ప్రకటించింది. 'సాంగ్ ప్రో హైబ్రిడ్' ఎస్‌యూవీ ప్రారంభ ధరను 15 శాతం మేర కుదించింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో టెస్లాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద విద్యుత్తు కార్ల తయారీ సంస్థగా బీవైడీ అవతరించింది. అమెరికా సహా వివిధ మార్కెట్లలో ఖరీదైన కార్లపై వెచ్చించడానికి కస్టమర్లు వెనుకాడుతున్నారు. అధిక వడ్డీరేట్లే దీనికి కారణం.

# అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్.. లిమిట్ తీసేయడంతో మేలు




**న్యూఢిల్లీ :** ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) పాలసీలను కొనుగోలు చేయడంలో ఏజ్ లిమిట్ తొలగించడంతో హెల్త్ ఇన్సూరెన్స్ సెక్టార్ మరింతగా విస్తరిస్తుందని ఎనలిస్టులు భావిస్తున్నారు.మెడికల్ ఖర్చుల భారం తగ్గుతుందని చెబుతున్నారు. గత గైడ్‌లైన్స్ ప్రకారం 65 ఏళ్ల వయసు వరకు మాత్రమే కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కొనుగోలు చేయడానికి వీలుండేది. తాజాగా ఈ లిమిట్‌ను ఐఆర్‌డీఏఐ తొలగించింది. దీంతో ఏ వయసు వారైనా కొత్త ఇన్సూరెన్స్ పాలసీని కొనడానికి అర్హులే. 'అందరికి అందుబాటులో ఉండే హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను కంపెనీలు తీసుకురావాలి. సీనియర్ సిటిజన్స్, స్టూడెంట్లు, పిల్లల కోసం స్పెషల్‌గా పాలసీలను తీసురావొచ్చు' అని ఐఆర్‌డీఏఐ పేర్కొంది. క్యాన్సర్, హార్ట్ ఫెయిల్యూర్, ఎయిడ్స్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నవారికి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను అమ్మడాన్ని నిరాకరించకూడదు. జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు ట్రావెల్ పాలసీలను కూడా ఆఫర్ చేయొచ్చు. పాలసీహెూల్డర్ల సౌకర్యార్థం ప్రీమియం పేమెంట్స్‌ను ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడానికి అనుమతి ఇవ్వొచ్చు. ఆయూష్ ట్రీట్‌మెంట్ కవరేజ్‌లో ఎటువంటి లిమిట్ లేదని ఐఆర్‌డీఏ పేర్కొంది. ఆయుర్వేద, యోగా, నేచరోపతి, ఉనాని, సిద్ధా కింద జరిగే ట్రీట్‌మెంట్స్‌కు సమ్ ఇన్సూర్డ్ అమౌంట్ వరకు కవరేజ్ ఇవ్వాలి.

# మూడేళ్లలో 5 లక్షలకు పైగా ఉద్యోగాలు



న్యూఢిల్లీ : యాపిల్ తన వెండర్లు, సప్లయర్ల ద్వారా వచ్చే మూడేళ్లలో ఐదు లక్షల మందికి పైగా జాబ్స్ ఇస్తుందని అంచనా. ప్రస్తుతం 1.5 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చింది.యాపిల్ కోసం రెండు ప్లాంట్లను నడుపుతున్న టాటా ఎలక్ట్రానిక్స్ ఎక్కువ మందికి జాబ్స్ ఇచ్చింది. 'ఇండియాలో పెద్ద మొత్తంలో ఉద్యోగులను యాపిల్ నియమించుకుంటోంది. రానున్న మూడేళ్లలో తన వెండర్లు, కాంపోనెంట్లను సప్లయ్ చేసే కంపెనీల ద్వారా ఐదు లక్షల మందికి పైగా జాబ్స్ ఇస్తుంది' అని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ దేశంలో తన ప్రొడక్షన్‌ను ఇంకో ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్లకు (40 బిలియన్ డాలర్లకు) అంటే ఐదు రెట్లు పెంచుకోవాలని చూస్తోందన్నారు.

# పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు..




పసిడి ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్.. ఈరోజు బంగారం ధరలు,వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధరలు ఈరోజు తులం పై 500 రూపాయలు తగ్గగా, వెండి ధరలు 1000 రూపాయలకు పైగా తగ్గింది..ఈరోజు హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,550 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 73,690 ఉంది.. వెండి ధరలు కిలో రూ.89,000 ఉంది.. దేశంలోని ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.67,550 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,690 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,550 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.73,690 ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.68,450 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.74,670. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ..67,790 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.73,840 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.67,550, 24క్యారెట్ల గోల్డ్ ధర రూ.73,690 లుగా ఉంది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.. ఇక వెండి విషయానికొస్తే.. బంగారం పెరిగితే, వెండి భారీగా తగ్గింది .. చెన్నై లో 89,000, ముంబైలో 85,500, ఢిల్లీలో 85,500, బెంగుళూరు లో 86,0%జూ%0,అదే విధంగా హైదరాబాద్ లో 89,000 వద్ద కొనసాగుతుంది.

# టీసీఎస్ ఇన్ఫీలకు భారీ లాస్....!




గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,40,478.38 కోట్లు హరించుకుపోయింది. వాటిలో దేశీయ ఐటీ దిగ్గజాలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్ అత్యధికంగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1,156.57 పాయింట్లు (1.55 శాతం) నష్టపోయింది. శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు. టీసీఎస్, ఇన్ఫోసిస్‌లతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయాయి. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ పెరిగింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లోని టాప్-10 సంస్థల్లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,538.64 కోట్లు కోల్పోయి రూ.13,84,804.91 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.30,488.12 కోట్లు కోల్పోయి రూ.5,85,936.45 కోట్ల వద్ద స్థిర పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి అంచనాలు మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోకపోవడంతో శుక్రవారం ఇన్ఫోసిస్ షేర్ సుమారు ఒకశాతం నష్టపోయింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.26,423.74 కోట్లు కోల్పోయి రూ.7,49,023.89 కోట్లకు చేరుకున్నది. శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు. టీసీఎస్, ఇన్ఫోసిస్‌లతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయాయి.

# రాజకీయ పార్టీల ఉచిత హామీలపై శ్వేతపత్రం తీసుకురావాలి



ఉచిత హామీల విషయంలో రాజకీయ పార్టీలపై ఎలా ఆంక్షలు విధించాలన్న అంశంపై సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. ఈ విషయంలో పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంలో రాజకీయ పార్టీలను ఎలా కట్టడి చేయాలనే దానిపై లోతైన చర్చ జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఉచితాల ఖర్చు, ప్రయోజనాలపై సాధారణ ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎలా విద్యనందించాలనే దానిపై అవగాహన కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని మాజీ గవర్నర్ అన్నారు. ఇది రాజకీయ అంశమని.. దీనిపై రాజకీయంగా ఏకాభిప్రాయం ఉండాలని భావిస్తున్నానన్నారు. దానికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నాయకత్వం వహించాలన్నారు. ఇందు కోసం శేతపత్రం విడుదల చేసి.. దానిపై ఏకాభిప్రాయం కోసం ప్రయత్నించాలన్నారు. ఫ్రీబీస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దీన్ని ఎలా అరికట్టగలమో.. ఎలా అమలు చేయగలమో ప్రభుత్వం నిర్ధారించాల్నారు. భారత్‌లాంటి పేద దేశంలో అత్యంత బలహీన వర్గాలకు కొంత భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యత అన్న ఆయన.. ఆర్థిక పరిమితుల దృష్ట్యా ఉంచుకొని వాటిని ఎంత వరకు అమలు చేయగలమో సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఉచిత హామీలపై మరింత అవగాహన ఉండాలని భావిస్తున్నానన్నారు. ఈ విషయంలో పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంలో రాజకీయ పార్టీలను ఎలా కట్టడి చేయాలనే దానిపై లోతైన చర్చ జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఉచితాల ఖర్చు, ప్రయోజనాలపై సాధారణ ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎలా విద్యనందించాలనే దానిపై అవగాహన కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని మాజీ గవర్నర్ అన్నారు.

